# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :300 (కాంప్లిమెంటరీ కాపీ)శుక్రవారం 02 ఆగస్టు 2024 పేజీలు : 12 Digital Edition


## నాలుగో నగరంగా ముచ్చర్ల

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్,**



హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు ధీటుగా ఆధునిక మౌలిక సదుపాయాలతో అత్యాధునికంగా నాలుగో నగరాన్ని నిర్మించి తీరుతామని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చెప్పారు.

ముచ్చర్ల ప్రాంతంలో హెల్త్ టూరిజం హబ్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ హబ్ వంటివాటిని అభివృద్ధి చేయడం, పక్కనే ఆమన్‌గల్ అర్బన్ అడవుల్లో నైట్ సఫారీ పెట్టడం వంటి వాటితో మొత్తంగా ఈ ప్రాంతాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని వివరించారు.కందుకూరు మీర్‌ఖాన్‌పేట్ వద్ద నెట్‌జీరో సిటీలో ప్రతిపాదిత స్కిల్ యూనివర్సిటీతో పాటు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, మోడ్రన్ స్కూల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ సెంటర్‌లకు ముఖ్యమంత్రి ఏకకాలంలో శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ నాలుగో నగర నిర్మాణం కోసం చేపట్టే కార్యక్రమాలు, దాని ప్రాముఖ్యతను వివరించారు.ఈ ప్రాంతంలో భూమి కోల్పోయిన ప్రజలు అధైర్యపడొద్దు. వారందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది. ఆ కుటుంబాల్లో పిల్లలకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తుంది.ఈ ప్రాంత ప్రజల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఈ ప్రాంతం ఫ్యూచర్ సిటీగా మారబోతుంది. న్యూయార్క్ నగరం కంటే అధునాతన నగరాన్ని ఇక్కడ నిర్మించడం.ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో రైలును విస్తరించడం, ఆ తర్వాత దాన్ని నెట్ జీరో సిటీ వరకు పొడగించడం. ఆ ప్రాంతం వరకు 200 అడుగులతో రోడ్డు మార్గాన్ని నిర్మించడం. వచ్చే మూడు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టడం.స్కిల్ యూనివర్సిటీలో అడ్మిషన్ లభించిందంటే కచ్చితంగా ఉద్యోగం లభించే ప్రణాళికలు.నాలుగో నగరంగా ఏర్పడటానికి కీలకమైన విద్య, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి ముచ్చర్లను ఫ్యూచర్ సిటీగా మార్చడం...

## అక్కలను అడ్డంపెట్టుకుని రాజకీయం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:



టిఆర్ఎస్ పార్టీ రాజకీయ పాచికతో సభను స్తంభింపజేస్తోందని సీఎం రేవంత్రెడ్డి విమర్శించారు. అక్కలను అడ్డంపెట్టుకుని ఆ పార్టీ రాజకీయం చేస్తోందన్నారు. "సబిత, సునీతను సొంత అక్కలుగానే భావించా. ఒక అక్క నన్ను నడిబజారులో వదిలేసినా ఏం అనలేదు. ఇంకొక అక్క కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్లాను. అప్పటి కేసుల్లో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నాను. నా ప్రచారానికి వచ్చిన తమ్ముడిపై కేసులు ఎత్తివేయాలని ఎప్పుడైనా చెప్పారా? నన్ను నమ్ముకున్న అక్కలు మంత్రులై ముందువరుసలో ఉన్నారు. ఆ తమ్ముడిని నమ్ముకున్న అక్కల పరిస్థితి ఎలా ఉందో అందరూ చూస్తున్నారు. మీరు నమ్ముకున్న వ్యక్తి సొంత చెల్లెలే తిహాడ్ జైలులో ఉన్నారు" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

## ఫింఛన్ల పంపిణీ పాల్గొన్న సీఎం



**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**

సత్యసాయి జిల్లాలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా మండకశిర మండలం గుండుమలలో ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా సీఎం.. పింఛను డబ్బులు అందజేశారు. సమస్యలు అడిగి తెలుసుకున్న సీఎం.. వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్కు సూచించారు. బీసీ సంక్షేమం, జౌళి శాఖల మంత్రి సవిత, తెదేపా నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### హర్షం వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం

ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీకార్యక్రమం విజయవంతంగా జరుగుతోంది. పంపిణీ దాదాపు పూర్తి కావొచ్చింది. పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశామని అన్నారు. 64 లక్షల మందికిపైగా లబ్ధిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని గురువారం ఉదయం నుంచి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందించారని చెప్పారు.

## 30 ఏళ్ల పోరాటంలో న్యాయం గెలిచింది

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణల్లో వర్గీకరణకు సుప్రీంకోర్టు పచ్చ జెండా ఊపింది. ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం చారిత్రక తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు తీర్పుపై మందకృష్ణ మాదిగ స్పందించారు. ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు.సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని నిరూపితమైంది. ఈ పోరాటంలో చాలా మంది అసువులబాశారు. సుప్రీం కోర్టులో న్యాయం గెలిచింది. ఈ విజయం కోసం 30 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్నాం. ఎన్ని కష్టాలు ఎదురైనా అంకిభావంతో జాతి పోరాడింది. వర్గీకరణ పోరాటాన్ని నీరుగార్చుందుకు యత్నించారు. ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు ధన్యవాదాలు. ఈ తీర్పుతో తెలంగాణలో 11శాతం, ఆంధ్రప్రదేశ్లో ఏడు శాతం మాదిగలకు రిజర్వేషన్ దక్కే అవకాశం ఉంది. ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ వెంటనే చేయాలి.విద్యాసంస్థల్లో కూడా వర్గీకరణకు అనుకూలంగా రిజర్వేషన్ చేయాలి. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయి. కొంతమంది వెన్నుపోటు పొడిచారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడింది. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు మా వైపు నిలబడ్డారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం మా వైపు నిలబడ్డ అండ ధన్యవాదాలు అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఏపీముఖ్యమంత్రి

**ప్రజా గొంతుక న్యూస్ డెస్క్**



శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఏపీముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. చంద్రబాబు ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి, శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.అనంతరం చంద్రబాబు శ్రీశైలం ప్రాజెక్టు ను సందర్శించి కృష్ణమ్మకు జల హారతి ఇచ్చారు. అక్కడి నుంచి సున్నిపెంట నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. శ్రీశైలం క్షేత్రాన్ని దివ్యక్షేత్రంగా తయారు చేస్తామని, భారతదేశమే కాకుండా ప్రపంచవ్యాప్తంగాఉండే భక్తులు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని అన్నారు. సముద్రంలోకి వృథాగా వెళ్తున్న నీటిని రాయలసీమకు మళ్లించి కరువు లేకుండా ప్రణాళిక చేసే బాధ్యత తమ దేనని అన్నారు. నీళ్లుంటే సంపాద సృష్టించవచ్చని తెలిపారు.

# ఏఎంసీ చైర్మన్ రేసులో స్రవంతి

కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా కేటాయించాలనే ప్రతిపాదన
మార్కెట్ చైర్ పర్సన్ పదవి కోసం ప్రయత్నాలు
కార్యకర్తగా మొదలై టీజేఎస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా స్రవంతి సేవలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం కోసం తీవ్ర పోటీ నెలకొంది. చైర్మన్ గిరి కోసం ఆశావహులు ఎవరి ప్రయత్నాల్లో వారు తలమునకలవుతున్నారు. ఈ క్రమంలోనే సరికొత్త సమీకరణాలు తెరమీదకు వస్తున్నాయి.అధికార కాంగ్రెస్‌తో ఉన్న పొత్తులో భాగంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పీఠం టీజేఎస్‌కు కేటాయించాలనే కోరుతున్నట్టు తెలుస్తున్నది.కాంగ్రెస్ గెలుపు కోసం కీలక భూమిక పోషించిన ప్రొఫెసర్ కోదండరాం (తెలంగాణ జన సమితి) టీజేఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉన్న జమ్మికుంట పట్టణానికి చెందిన అరికిల్ల స్రవంతి మార్కెట్ చైర్ పర్సన్ పదవిని ఆశిస్తున్నారు. తెలంగాణ జనసమితి(టీజేఎస్) పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణ ఉద్యమసారథి ప్రొఫెసర్ కోదండరాం అడుగుజాడల్లో నడుస్తూ కార్యకర్త స్థాయి నుండి జిల్లా కమిటీ సభ్యురాలుగా,రాష్ట్ర మహిళా విభాగం కో కన్వీనర్‌గా ప్రస్తుతం జన సమితి మహిళా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.జిల్లాలో జనసమితి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసిన స్రవంతి.. గత రెండు సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారు. టీజేఎస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అండదండలు, ప్రోత్సాహంతో స్రవంతి జనసమితి పార్టీలో కార్యకర్త స్థాయి నుండి జన సమితి మహిళా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కుదిరిన పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన జనసమితి పార్టీకి పొత్తులో భాగంగా కొన్ని నామినెటేడ్ స్థానాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసమితి పార్టీకి సముచిత స్థానం ఇవ్వాలని ఆ పార్టీ లీడర్లు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో కీలకంగా ఉన్న స్రవంతి జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్టు సమాచారం. రాజకీయ చైతన్యం కలిగి ఉండి..విద్యావంతురాలిగా ఉన్న ఆమెకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవిని అప్పగించినట్లయితే సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారనే ఆ పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# చిట్కుల్లో పలారం బండి వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన నీలం మధు ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 01



చిట్కుల్ లో ధూంధాం గా పలారం బండి వేడుకలు అలరించిన శివవేష దారుల,పోతురాజులవిన్యాసాలు ఆకట్టుకున్న కేరళ,డీజే సౌండ్ మరియు వివిధ కళాకారుల ప్రదర్శనలు విరజిమ్మిన విద్యుత్ కాంతుల వెలుగులు అదిరిపోయేలా ఏర్పాట్లు చేసిన ఎన్ఎంఆర్ యువసేన భారీగా హాజరైన జనం ముఖ్య అతిథిగా హాజరైన నీలం మధు ముదిరాజ్ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి చిట్కుల్లో జరిగే దుర్గమ్మ జాతర తో పాటు బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి మూడు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలలో రెండవ రోజు ఎన్ఎంఆర్ యువసేన చిట్కుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి వేడుకలు ధూంధాం గా జరిగాయి ఈ పలహారం బండి వేడుకలకు ఎన్ఎంఆర్ యువసేన భారీ ఏర్పాట్లను చేసిందిసాయంత్రం ఏడు గంటలకు నీలం మధు నివాసం నుంచి ప్రారంభమైన పలహారం బండి ఊరేగింపు చిట్కుల్ పూరవీధుల మీదుగా సాగింది. ఫలహారం బండి ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక లైటింగ్,డీజే సౌండ్ ఆకటుకున్నాయి.ఈ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేకంగా రప్పించిన కేరళ కళాకారుల నృత్యాలు, డిజె సౌండ్ లోని పాటలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫలహారం బండి ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు చూపరులను లను అలరించాయి. ఉత్సవాల్లో ఏర్పాటుచేసిన బాణసంచా పేలుళ్ల ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలారం బండి పై అమ్మవారి ప్రతిమను ఉంచి ఊరేగింపుగా తీసుకు వెళ్తున్న సమయంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ధూమ్ ధామ్ గా ఆనందోత్సవాలతో డాన్సులు చేస్తూ జై మాతాది నినాదాలతో హొరెత్తించారు ఈ ఫలహారం బండి ఊరేగింపులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ క్షమాపణ చెప్పాలి

ప్రజా గొంతుక ఆగస్టు ఒకటి డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండమహిళా శాసనసభ్యుల పైన అకారణంగా ముఖ్యమంత్రి నోరు పారేసుకున్నారు





అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి నికృష్టంగా మాట్లాడారు.ఈ అవమానం కేవలం సబితక్కకు, సునీతక్కకు జరిగింది కాదు తెలంగాణ ఆడబిడ్డలు అందరి పట్ల జరిగిన అవమానం మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయం జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారు కానీ కండకావరంతో ముఖ్యమంత్రి ఆడబిడ్డలను అవమానించారు తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగుల్తది ప్రజల దీవెనలు ఆశీర్వాదంతో గెలిచి వచ్చినవాళ్లు నీ లెక్క పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కారు... సీఎం గుర్తుంచుకోవాలి ఇప్పటికైనా ముఖ్యమంత్రి సిగ్గు తెచ్చుకొని... బుద్ధి తెచ్చుకొని బేశరతుగా క్షమాపణ చెప్పాలి –ఏ మొహం పెట్టుకుని వచ్చినవని ఉపముఖ్యమంత్రి అనడం అన్యాయం పదేళ్లు అధికారంలో ఉన్న ఏరోజైనా ఒక్కరోజైనా ఆడబిడ్డలను తెలంగాణా మొదటి ముఖ్యమంత్రి కేసిఆర్ అవమానించలేదుఅసెంబ్లీలో ఈరోజు మా ఆడబిడ్డలకు జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానం ముఖ్యమంత్రి సిగ్గు బుద్ధి జ్ఞానం తెచ్చుకొని సంస్కరించుకో మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు,ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ క్షమాపణ చెప్పాలి అని మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్ రావు డిమాండ్ చేశారు. మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అద్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలోని %×దీ% నుంచి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ....తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజల మన్ననలు అందుకుంటూ కార్యకర్తల ఆశీర్వాదంతో, అనేక త్యాగాలతో ప్రజలకు సేవ చేస్తున్న ఇద్దరు సీనియర్ మహిళ సభ్యులపైన, అహంకారంతో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరికీ మనసులను నొప్పించాయని.. జీవితంలో ఎదగాలనుకుంటున్న ప్రతి ఒక్క మహిళకు, ఆడబిడ్డకు ఈ వ్యాఖ్యలు అవమానకరమని అన్నారు.అధికారం అహంకారంతో రేవంత్ రెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలను తెలంగాణ సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.ప్రతి ఒక్కరు రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి,భారతమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# చర్ల గ్రామపంచాయతీలో వీధుల్లో అపరిశుభ్రత విలయ తాండవం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా "బిఆర్ఎస్" పార్టీ అధ్యక్షులు పినపాక మాజీ శాసనసభ్యులు"రేగా కాంతారావు ఆదేశాల మేరకు చర్ల మేజర్ పంచాయతి నందు ఉన్నటువంటి అపరిశుభ్రత మురుగు కాలువలు అపరిశుభ్రంగా నిండి ఉన్నాయి, రోడ్ల చుట్టుపక్కల చెత్తాచెదారం పేరుకుపోయిందని, వీధిలైట్లు వెలగడం లేదని,వర్షాకాలంలో దోమల వలన డెంగ్యూ.టైఫాయిడ్. మలేరియా జ్వరాలు విజృంభిస్తున్నాయి. దోమలను నివారించుటకు తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామపంచాయతీ అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది.గ్రామంలో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు వీధుల్లో బురద చెత్త చెదారం విలయతాండవం చేస్తుందని తక్షణం బ్లీచింగ్ చల్లి చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రంగా వీధులను ఉంచాలని డిమాండ్ చేయడం జరిగింది.మాజీ సీఎం టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అకుంఠిత దీక్షతో గ్రామాల్లో ఇంటింటికి తాగునీరు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల ఏర్పాటుచేసి నీరు అందించే విధంగా ఏర్పాటు చేస్తే పంచాయతీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీటి సరఫరా జరుగుటలో తీవ్ర జాప్యం ఏర్పడుతుందని దీనిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వర్షాకాలంలో రోగాలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా చర్ల పంచాయతి కార్యదర్శి అందుబాటులో లేకపోవడం వల్ల పంచాయితీ అధికారికి మెమోరండం భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయ సభ్యులు దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాకి అనిల్ మరియు మాజీ రైతుబంధు సమితి చర్ల క్లస్టర్ ఇన్చార్జి తోటపల్లి మాధవరావు, యూత్ నాయకులు ఆల

# గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రికెట్ లో రాణించాలి

బెల్లంపల్లి ఏసిపి రవికుమార్



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఆగస్టు 1: క్రికెట్ లో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ ప్రతిభతో రాణించాలని బెల్లంపల్లి ఎ సి పి రవికుమార్ అన్నారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక నెంబర్ 2 క్రీడామైదానం లో జిల్లా స్థాయి అండర్ 19, అండర్ 23 విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎ సి పి మాట్లాడుతూ ఐ పి ఎల్ లాంటి పోటీలు ఎంతో ప్రాచుర్యం పొందాయని అలాంటి పోటీల్లో ఈ ప్రాంతం నుండి క్రీడాకారులు పాల్గొనడానికి కృషి చేసి విజయం సాధించాలని అయన కోరారు.అనంతరం కొద్ది సేపు క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నేతలు నాతరి స్వామి, బండి ప్రభాకర్, క్రికెట్ అసోసియేషన్ జిల్లా కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ లు జాడి శేఖర్, అల్లం గౌతమ్, పి. యి. టి లు ఇమ్మానియాల్, అజీజుద్దీన్, కె. శ్రీకాంత్, గోకుల్ పాల్గొన్నారు.ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను జోనల్ పోటీలకు ఎంపికచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమం




ప్రజాగొంతుక న్యూస్ / భీమాదేవరపల్లి

భీమదేవరపల్లి గ్రామం లోని.కీర్తిశేషులు సురుగురు పెద్ద మల్లయ్య గారి కుటుంబానికి పెద్ది వసంత %శ్రీ% చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 కిలోల బియ్యాన్ని అందించడం జరిగినది ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల పెల్లి సదానందం గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ ఆదరి రవి మాచర్ల సదానందం గౌడ్ చాగంటి వెంకటేశ్వర్లు గుడి కందుల రాజు మాచర్ల కుమారస్వామి గౌడ్ బొల్లంపల్లి కుమారస్వామి నల్లగొండ సదానందం ఎలుక పెల్లి ఆనంద్ పోలు అశోక్ డిసి లింగం కృష్ణ ర్లు పాల్గొన్నారు

# మున్సిపల్.పంచాయతీ అధికారులు తమ విధానం మార్చుకోవాలి.సిపిఐ

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



పినపాక వెళ్లే రహదారి పక్కన చెత్త వేస్తే ఊరుకునేది లేదు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుండి పినపాక వెళ్లే ప్రధాన రహదారి పక్కన సిఎస్పి కాటా అవతల రోడ్డుకు ఇరుపక్కల ఖాళీ ప్రదేశంలో చెత్తను ఇష్టం వచ్చినట్లుగా ట్రాక్టర్ల మీద తీసుకొచ్చి పారబోస్తున్నారని దీనివలన ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతుందని దుర్వాసన వెదజల్లుతూ ఈగలు,దోమలు ముసురుతున్నాయని దీనివలన ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వెంటనే మున్సిపల్ శాఖ అధికారులు అదే విధంగా పంచాయతీ వారు తమ విధానం మార్చుకుని రోడ్డు పక్క చెత్త వేయడం మానివేయాలని,డంప్ యార్డ్లలోనే చెత్తను వేయాలని,రోడ్ల వెంట పోస్తే ఊరుకునేది లేదని,ఆందోళన తప్పదని సిపిఐ మణుగూరు పట్టణ ,మండల కార్యదర్శి లు దుర్గ్యాల సుధాకర్ జంగ0 మోహన్ రావు లు హెచ్చరించారు.చెత్తను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా రోడ్డు వెంట చెత్త పోసేవారని అధికారులు దృష్టికి తీసుకెళ్లిన తర్వాత చెత్త పోయడం మానేశారని,మరలా అదే విధంగా రోడ్డు వెంట చెత్త పోస్తున్నారని, చెత్తాచెదారం.వ్యర్థ పదార్థాలను తీసుకొచ్చి అక్కడ పోయడం వల్ల వాహనదారులు ప్రయాణికులు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ప్రజల రోగాలు బారిన పడే ప్రమాదం ఉందని,సంబంధిత మునిసిపల్ శాఖ కమిషనర్.మండల అధికారులు దీనిపై దృష్టి సారించి చెత్త రోడ్ల వెంట పోయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు.వీరి వెంట సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ నాయకులు యనమల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా.. కలెక్టర్ సారూ.నా భూమి నాకు ఇప్పించండి..సారు.



**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-** బల్మూరు మండల కేంద్రానికి చెందిన ఓ అనాధ వృద్ధుడి వ్యథా నా పేరు కమ్మరి రేణయ్య తండ్రి నారాయణ అను నాకు భార్య పిల్లలు లేరు. నేను గ్రామంలో ఓ చిన్న పూరి గుడిసె కోట్టు మీట్టాడుతూ జీవనం కోన సాగిస్తునాను. మేము మా తాతలనాటి నుండి ఇదే గ్రామంలో వడ్రంగి పనులు చేసుకుంటు జీవిస్తున్నాం.నాకు ఏజెన్సీ గ్రామమైన బల్మూరు గ్రామ శివారులో (2:19) భూమి గలదు.ఇట్టి భూమి పట్టా పాసు పుస్తకాలను 2015లో గత ఎనిమిది సంవత్సరాల క్రితం ఇదే గ్రామానికి చెందిన ధనిక రెడ్డి వర్గాలనికి చెందిన పల్లే శ్యామలమ్మ భర్త శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి దగ్గరా యభైవేయిల రూపాయలు పట్టా పాసుపుస్తకాలు కుదువ బెట్టి అప్పుగా తీసుకున్నాను.ఇది కొంత సమయం పట్టడంతో ఇదే అదునుగా చెసుకోని ఈ అప్పు ఎలా తీరుస్తాడని,తీర్చాలేదు అనే ఉద్దేశంతో ఎవ్వరికి తెలికుండా ఎటువంటి ఆధారాలు లేకుండా తాహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది తో కుమ్మాకై పై నెంబర్లను తమ పేరా ఆన్ లైన్ లైన్ లో మార్పిడి చెయించుకున్నాది.ఇట్టి విషయం నాకు తెలియదు.గత ప్రభుత్వం 2017లో భూముల సమగ్ర సర్వే కార్యక్రమంలో పట్టాదారు పాసుపుస్తకాల1బిలు ఇచ్చినపుడు చూసుకున్నాము.అందులో ఆమే పేరా ఆన్ లైన్లో చేసి 2008లోపని పనిచెసిన తాహాశీల్దార్ లక్ష్మి నారాయణ సంతకం ఫోర్జరీ తో తయారు చేసిన పట్టా పాసుపుస్తకం ఇచ్చారు. ఇట్టి విషయంపై నేను 2017లో ఆర్డీవో కార్యాలయం లో కేసు ఫైల్ చేశాను.కేసు బి/1571/2017 (ఎల్ టి ఆర్) కేసులు నడిచి అప్పటి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి విచారణ చేసి 2021లో స్పేషల్ ట్రిబ్యునల్/ఎపిపిటి/డి1/504/2021లో మా పేరా ఆర్డర్ వచ్చింది. దాని పై మా ప్రత్యర్థి మళ్ళీ కోంతమంది అధికారుల, రాజకీయ నాయకుల అండదండలతో నా భూమి నాపేరా కాకుండా అడ్డు పడుతున్నాది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోని నా భూమి నాకు ఇప్పించాలని నాలాంటి బీద వాడికి న్యాయం చేయ్యాలని కోరుకుంటున్నాను.

# ఘనంగా నిర్వహించిన ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ వేడుకలు





**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల గురువారం బస్టాండ్** అటోస్టాండ్ లో నిర్వహించిన వేడుకలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు తూముల నరేష్ ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ పాల్గొని ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవంలో భాగంగా ముందుగా ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. సీనియర్ ఆటో డ్రైవర్లకు అతిథులు శాలువాలతో సన్మానించారు. జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు తూముల నరేష్ మాట్లాడుతూ ఆటో కార్మికులకు మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఎల్లవేళలా మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న పరిష్కారానికి కృషి చేస్తూ, రాబోయే రోజుల్లో సంఘ భవన స్థలం కోసం ఎమ్మెల్యే తో మాట్లాడుతానని, ఆటో కార్మికులను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ ఇన్సూరెన్సులు ఇప్పించి మీ పైన వారి ప్రేమను చాటుకున్నారన్నారు. దళారుల ప్రమేయం లేకుండా లైసెన్సులు జారీ చేపిస్తామన్నారు. ప్రభుత్వ పథకాల్లో ఆటో కార్మికులను ప్రత్యేక శ్రద్ధ చూపుతామని, అన్నివేళలా అందుబాటులో ఉండి సమస్యల పట్ల కృషి చేస్తామన్నారు, ఆటో కార్మికులు రాజకీయంగా వాడుకొనే వారిని గుర్తించి వారికి దూరంగా ఉండాలన్నారు.మంచిర్యాల ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటోలు నడపాలని, ప్రయాణికులకు నమ్మకం ఏర్పడేలా ప్రవర్తించాలని డ్రైవర్లకు సూచించారు.మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య వైస్ చైర్మన్ చల్ల మహేష్ హమాలి సంఘం గౌరవ అధ్యక్షులు పూదరి తిరుపతి మాట్లాడుతూ అడ్డాల దగ్గర అనవసరంగా ఉన్నటువంటి కట్టడాలను తొలగిస్తామని మున్సిపల్ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎల్లవేళలా పరిష్కారిస్తామన్నారు. అర్ధరాత్రి ఎవరికైనా ఏ ఆపదవచ్చిన ముందుగా గుర్తుకు వచ్చేది ఆటో సోదరులేనని, ప్రజా రవాణాలో ఆటోలది కీలక పాత్ర అని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ముఖ్యంగా చిన్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పతకాలు ఉంటాయని, ఆటో సోదరులకు అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో సంఘాల నాయకులు, ఆటో కార్మికులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**తెలంగాణ మహిళలకి క్షమాపణ చెప్పాలి మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు**

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా** గురువారం సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో సబితఇంద్ర రెడ్డి పై చేసిన అనుచిత వాక్యలను ఖండిస్తూమంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఓవర్ బ్రిడ్జి వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసినారు. ఈ సందర్భంగా మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ,మన తెలంగాణ ఆడబిడ్డను కించపరిచేలా మాట్లాడడం చాలా బాధాకరమని తక్షణమే రేవంత్ రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకుంటూ, బేషరతుగా సబితా ఇంద్రారెడ్డి కి వారితో పాటు అసెంబ్లీలో ఉన్న మిగతా మహిళా ఎమ్మెల్యేలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలందరికీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ,రానున్న రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్తారని,కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టే రోజు వస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ నల్మస్ కాంతయ్య,మంచిర్యాల మాజీ చైర్మన్ పెంట రాజయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బెల్లంపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ ని ఎత్తి వేసే కుట్రని మానుకోవాలి




**రిలే నిరాహార దీక్షలో సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు**

**ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా గురువారం** బెల్లంపల్లిలో సింగరే జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం నాయకులు సంఘీభావంగా దీక్షలు కూర్చొని మద్దతు పలికినారు అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల స్పెషలిస్టులను నియమించాలని గతంలో ఏరియా హాస్పిటల్ లో మూసివేసిన వార్డులను తిరిగి వెంటనే పురం ప్రారంభించాలని పారామెడికల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించాలని బెల్లంపల్లిలోని సింగరేణి ఏరియా ఆస్పత్రిని ఎత్తివేసే కుట్రలను సింగరేణి యజమాన్యం వెంటనే మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాం సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ దీక్షలో గజెల్లి వెంకటయ్య సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం అధ్యక్షుడు,నాయకులు మా దాసి గోపాల్,ఖాదర్, ఈ రాజమల్లు,గౌస్ తదితరులు పాల్గొన్నారు.అందులో భాగంగానే ఈరోజు జరుగుతున్న రిలే దీక్షలో రిటైర్మెంట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది, సింగరేణి ఏరియా హాస్పిటల్ ఎత్తివేసే విషయంలో స్థానిక బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే సీఎండీ తో మాట్లాడి ఏరియా హాస్పిటల్ ఎత్తివేయకుండా అన్ని రకాల వైద్యాన్నిపులను మరియు పారామెడికల్ సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించే విధంగా కృషి చేయాలని కోరుతున్నాము అదేవిధంగా సింగరేణిలో గుర్తింపు పొందిన ఏఐటిసి ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ నాయకులు హాస్పిటల్ విషయంలో సీఎండీ తో చర్చించాలని సింగరేణి విశ్రాంత కార్మికుల సంఘం నాయకులు పేర్కొన్నారు

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్**

రాయికల్ మండలం లోని రామాజీపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఎనుగంటి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం స్థానిక సంఘ భవనంలో సభ్యుల కార్యవర్గ సమావేశం జరుగగా నూతన కమిటీని ఎన్నుకున్నారు ఈ కమిటీలు సంఘం అధ్యక్షుడిగా ఎనుగంటి రాజు,ఉపాధ్యక్షులుగా గ్రామీణ వైద్యుడు పల్లేర్ల నరేష్,కోశాధికారిగా బద్ధం సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కాగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సంఘ సభ్యుల అభ్యున్నతి కోసం, సంఘ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.కాగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు ఏనుగంటి నరేష్,ఏనుగంటి నాగరాజు,శంకర్,పెద్ద లింబయ్య తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# మృతురాలు కొండమ్మ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూర్ మండల కేంద్రం లో మధిర కామునిగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడి మల్లయ్య (మాజీ వార్డు సభ్యులు),సత్తయ్య, అంజయ్య, యాదగిరి తల్లి కొండమ్మ మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక తాజ మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతురాలు లోడి కొండమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, నాయకులు బంధువులు లోడీ శ్రీను, లోడి శ్రీశైలం ,లోడి పెంటయ్య, బీసు నరహరి, లోడి కనకయ్య, మధు, మల్లయ్య, లోడి సోములు, కమ్మగాని శంకర్, గుండెగాని కిరణ్, యాస సుభాష్ రెడ్డి, దిగోజు భరత్,తదితరులు పాల్గొన్నారు..

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు.



అంగన్వాడి టీచర్లు చంద్రకళ, చాకలి ఉమా.
ప్రజా గొంతుక న్యూస్, జిల్లాస్టాఫ్,రిపోర్టర్,గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా అలంపురంనియోజకవర్గంమానవపాడుఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇటిక్యాలసెక్టార్,చాగాపురం,గ్రామంలోఅంగన్వాడి సెంటర్ (ఒకటి) మరియు (మూడవ) సెంటర్లలో అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో పిల్లలకుతల్లిపాలప్రాముఖ్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగాఅంగన్వాడీ కార్యకర్తలు చంద్రకళ, చాకలి.ఉమా.మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన పిల్లలకుగంటలోపేతల్లిపాలైనటువంటి (ముర్రుపాలు)పట్టేయాలని, దానివలన పిల్లలకు వ్యాధినిరోధకశక్తిపెరుగుతుందనివారుతెలియజేశారు.అదేవిధంగా(ఆరు) నెలల వరకు పిల్లలకు తల్లిపాలు,మాత్రమే ఇవ్వాలని, గర్భిణీలు బాలింతలుఆకుకూరలు, పండ్లు,పాలు,కూరగాయలు మాత్రమే తినాలని గర్భిణీలు బాలింతలకు చంద్రకళ, చాకలి.ఉమా సూచించారు. ఈకార్యక్రమంలోఆయాలు బలిజ. పార్వతమ్మ, మాల.తిమ్ములమ్మ ,గర్భిణీలు,బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవిపై కర్కశత్వం చూపుతున్న మని 'షి'

బర్రె తోకను నరికివేసిన అఘాంతకులు
ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:



మండలంలోని మరిగడి గ్రామంలో బర్రె తోకను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసిన సంఘటన చోటుచేసుకుంది.వివరాలలోకి వెళితే మరిగడి గ్రామానికి చెందిన పిట్టల ఉపేందర్ అనే రైతు వ్యవసాయం మరియు పాల వ్యాపారంతో కుటుంబ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో జూలై 31 న రాత్రి వారి బావి వద్ద ఉన్న పశువుల కొట్టం యందు కట్టి వేసి ఉన్న బర్రె తోకను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు.ఈ సంఘటన పై పోలీసులకు పిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అదేవిధంగా పలువురు రైతులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తూ,ఇట్టి అమానుషంగా వ్యవహరించిన అఘాంతకులకు శిక్ష విధించాలని వారు డిమాండ్ చేశారు.మూగాజీవలపై పైశాచికంగా వ్యవహరించిన వారిని పట్టుకొని తగిన గుణపాఠం చెప్పాలని పిట్టల ఉపేందర్ తెలిపారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// హాలియా//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలో వీర్లగడ్డ తండా, పేరూరు అంగన్వాడీ కేంద్రంలలో తల్లిపాల వారోత్సవాలు, సూపర్వైజర్ కే రమాదేవి, నిర్వహించడం జరిగింది బిడ్డ పుట్టిన వెంటనే వీలైనంత తొందరగా మొట్టమొదటగా వచ్చే పసుపచ్చని చిక్కని ముర్రు పాలు, త్రాగించడం వలన బిడ్డకు మొదట ఇచ్చే టీకా ఈ పాలు పట్టించడం వల్ల బిడ్డ ఇన్ఫెక్షన్స్ గురి కాకుండా ఉంటుంది మరణాల శాతం కూడా తగ్గుతుంది, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన జరిపి కాంప్లిమెంటరీ ఫీడింగ్ ఏ విధంగా పెట్టాలో అనేది డెమో చేసి చూపించాలి పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో ముఖ్యం రెండు సంవత్సరాల పిల్లలకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారము ఇవ్వడం వలన బిడ్డ ఎదుగుదల బాగుంటుంది తల్లిపాలు అమృతం లాంటివి పిల్లలకు హాని చేయకుండా వారి కోరినప్పుడల్లా ఇచ్చే విధంగా ఉంటుంది తల్లిపాల వలన పిల్లలకు ఎలాంటి ఇన్ఫెక్షన్స్ కి గురికాకుండా ఉంటారు మరణాల శాతం కూడా తగ్గుతుంది బిడ్డ కోరినప్పుడల్లా తల్లిపాలు పట్టించాలి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు ఆరు నెలల నిండిన తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారం బిడ్డకు అందించాలని చెప్పడం జరిగింది , రెండు సంవత్సరాల లోపు పిల్లలను బరువు ఎత్తులు తీయడం జరిగింది వారి పోషణ స్థాయి గురించి తల్లులతో చెప్పడం జరిగింది , తదుపరి తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించడం జరిగింది,కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మల్లీశ్వరి అంగన్వాడీ టీచర్స్ శోభారాణి, వనమ్మ, వనజ కుమారి, సోనీ, ఆశా వర్కర్ స్ లక్ష్మి, రమణ గర్భవతులు బాలింతలు రెండు సంవత్సరాల లోపు పిల్లల తల్లులు తండ్రులు పాల్గొనడం జరిగింది

# ఆరు గ్యారెంటీలు అమలుకై సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ఆధ్వర్యంలో ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు




రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇల్లు, ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, ధరణి సమస్యల అమలుకై,కొణిజర్ల వైరా తహసీల్దార్ కార్యాలయల వద్ద సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా ప్రతినిధి బృందం సమస్యలతో కూడిన వినతిపత్రంలను ఆయామండలాల తహశిల్దార్ లకు అందజేశారు ఈ సందర్భంగా ధర్నాని ఉద్దేశించి పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు పార్టీ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య ప్రసంగిస్తూ, పేద ప్రజలు సంవత్సరాల తరబడి సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. తాము వృద్ధులవుతూ, తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లై, పెండ్లిల్లయి, వేరుపడి, ఇరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటికోసం అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, ఆరు గ్యారంటీలు,ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చిందని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తుందని,ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కన్పి స్తుందని ఆయన అన్నారు. రైతాంగ రుణాలను రద్దు చేయాలని, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జులై,ఆగస్టు నెలలోనే అమలు చేయాలని, వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందాలని, 20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యల వెంటనే పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని, జీవన వేయానికి అనుగుణంగా పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు,ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని, స్కాలర్షిప్స్ ను, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబు క్యాలండర్ విడుదల చేయాలని, పో డు సాగుదారులందరికి పట్టాలను సాగు హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎలదండి బాబు, డివిజన్ నాయకులు బండారు భద్రయ్య, పిఓడబ్ల్యు వైరా డివిజన్ అధ్యక్షురాలు మోదుగు లాలమ్మ పార్టీ కొనిజర్ల మండల నాయకులు డివిజన్ నాయకులు పాశం అప్పారావు పార్టీ మండల కార్యదర్శి సీతారాములు పార్టీ సీనియర్ నాయకులు వడ్డే సత్యం చింతల వెంకటేశ్వర్లు గొడ్ల వెంకన్న టేకుమట్ల నవీన్ తడికమల్ల వెంకన్న తడికమల్ల సోని లక్ష్మి అనూష కోలా సంధ్య నాయకులు బద్రి, కన్నెగంటి అశోక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**నూపా భాస్కర్**

**ప్రజా గొంతుక ఆగస్టు 1 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకై

సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైట్ పార్టీ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ములకలపల్లి మండల కేంద్రంలో భారి ప్రదర్శన ములకలపల్లి మండల మెయిన్ సెంటర్ నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహాశీల్దార్ కు మెమోరాండాం ఇవ్వడం జరిగింది.ఈ ప్రదర్శనలో ఆరు గ్యారంటీలను అమలు చేయాలని,మహాలక్ష్మి పథకం ప్రతి మహిళ కు రూ 2500 తక్షణమే ఇవ్వాలని,పట్టా దారి పాసుబుక్ ఆధారంగా కాకుండా ఋణం తీసుకున్న ప్రతి రైతు కు ఋణం మాఫీ చేయాలని,ఇండ్లు,ఇండ్ల స్థలం లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయాలని.రేషన్ కార్డులు అందరికి ఇవ్వాలని నినాదాలు చేసారు.అనంతరం తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ.ఇండ్ల స్థలం,ఇండ్లు,రేషన్ కార్డు ధరణి సమస్య,పోడు భూములకు పట్టాలు తదితర సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని అన్నారు.తాము వృద్ధులవుతూ,తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లై,పెండ్లిల్లయి,వేరుపడి,ఇరుకుగా బతుకుతున్న పేద జీవులు వీటికోసం అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని,ఆరు గ్యారంటీలు,ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చిందని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు పూర్తి కావస్తుందని,ఇచ్చిన వాగ్దానాల అమలులో తాత్సారం కన్పిస్తుందని ఆయన అన్నారు.రైతాంగ రుణాలను రద్దు చేయాలని,కొత్త రుణాలు ఇవ్వాలని,పంటల బీమా పథకం జులై,ఆగస్టు నెలలోనే అమలు చేయాలని,వాస్తవ సాగుదారులందరికీ రైతు భరోసా అందాలని,20 ఎకరాల లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని ఆయన డిమాండ్ చేశారు.కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని,ధరణి సమస్యల వెంటనే పరిష్కరించాలని,వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని,జీవన విధానానికి అనుగుణంగా జీవన వృద్ధి వేయం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులకు,ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలను అమలు చేయాలని,స్కాలర్షిప్స్ ను,ఫీజు రియంబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని,నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి,జాబు క్యాలండర్ విడుదల చేయాలని,పోడు సాగుదారులందరికి పట్టాలను సాగు హక్కులను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్,పోతుగంటి లక్ష్మణ్ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ,తిమ్మపేట ఎంపిటీసి నూపా సరోజని,మండల నాయకులు నకరికంటి నాగేశ్వరరావు,బండారు నాగేంద్రబాబు,పుప్పాల నాగేశ్వరరావు,కారం వెంకటేష్,పద్దం లక్ష్మణరావు,ఓరుగంటి శ్రీను మడకం యర్రయ్య,ఇబ్రహీం పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పావని కుమారి భాద్యతలు

శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపక బృందం ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ చేసిన ప్రిన్సిపాల్స్ బదిలీలో భాగంగా జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాల,ధర్మక%శీ%చ నందు నాముని పావని కుమారి నూతన ప్రిన్సిపాల్ గా గురువారం భాద్యతలు చేపట్టారు.ప్రభుత్వ కళాశాల అధ్యాపక బృందం వారికీ శు భాకాంక్షలు తెలిపారు.కొత్తగా భాద్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ పావని కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో పేద విద్యార్థులు చదువుతున్నారు.కావున వారి భవిష్యత్ తీర్చిదిద్దే భాద్యత అధ్యాపకులపైన ఉందని అన్నారు.ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్స్ లో ఉచిత అడ్మిషన్ ద్వారా చెరెందుకు ఈనెల 20 తేది వరకు అవకాశం ఉందని దానిని పదవ తరగతి పాస్ ఐన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బీజేపీ నాయకుల ధర్నా




ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

జనగామ రూరల్ పరిధిలోని వడ్లకొండ సుందరయ్య నగర్ దారిలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ నాయకులు ధర్నా చేపట్టారు.వడ్లకొండ నుండి సుందరయ్యనగర్,గానుగుపహాడ్,ఎర్రగొల్లపహాడ్,అడవికేశపూర్ మరిగడి కి వెళ్ళే దారిలో పెద్దవాగు దగ్గర గత సంవత్సర కాలం నుండి బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన ఇంతవరకు పనులు పూర్తి కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా,దానికి నిరసనగా గురువారం బీజేపీ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం తో బ్రిడ్జి నిర్మాణం పనులు ఆలస్యం అవుతున్నాయని,ఈ దారి గుండా కొన్ని వందల ఊర్లకు రాకపోకలు సాగిస్తున్నారని,కావునా అందరి సమస్యలను,వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి నిర్మాణం త్వరిత గతిన చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్,మాజీ యువ మోర్చ జిల్లా అధ్యక్షులు సానబోయిన మహిపాల్,మండల ప్రధాన కార్యదర్శిలు నామాల మహేందర్ గౌడ్,మరపాక అనిల్,గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ రాంకోటి,యువ మోర్చ నాయకులు దడిగే రవి కుమార్,దండెబోయిన కుమార్,ఉత్కమ్ గణేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం ఎన్నిక




ప్రజా గొంతుక /కేసముద్రం/ ఆగస్టు/ 1

విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు దూదికట్ల ప్రకాశాచార్యులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మండల విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో మండల సంఘం అధ్యక్షుడిగా అరేందుల ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శిగా గద్దోజు యశ్వంత్ఆచార్యులు,కోశాధికారిగా వరంగంటి రాఘవేంద్ర చారి, ఉపాధ్యక్షుడిగా బొమ్మనపల్లి రఘునాధ చార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రహ్మణ అర్చక పురోహిత సంఘం కార్యదర్శి గుండోజు వాసుదేవాచార్యులు, కోశాధికారి పత్తిపాక కుమారస్వామి, సహాయ కార్యదర్శి అక్కెన పల్లి అశోక్,మండల విశ్వబ్రహ్మణ పురోహితులు కందాళం వాసుదేవాచార్యులు , బెజ్జం శరత్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలి





అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించిన బాధితులు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బంధు రెండో విడత సాధన సమితి నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వం హయాంలో దళితుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారు. వివిధ వ్యాపారాలు ఏర్పాటు చేసుకున్న దళిత బంధు లబ్ధిదారులకు సగం డబ్బులను మాత్రమే మంజూరు చేశారు. మిగతా డబ్బులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే దళిత బంధు నిధులను విడుదల చేయకపోతే మంత్రుల ఇళ్లను ముచ్చటిస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు దళిత బంధు రెండో విడత నిధుల విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.సుమారు గంట పాటు రాస్తారోకో చేయడంతో ఇరువైపులా వాహనాలు నిలిచి నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకో చేస్తున్న దళిత బంధు బాధితులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి, కోడెపాక రక్షిత్, దసరాపు నాగరాజు, మంద వేణు, రామంచ శ్రీకాంత్, పాత రాజేష్, గాజుల కుమార్, మహంకాళి రమేష్,విజయ్, సరిత, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు పరిధిలో రైతుల పంట రుణాలను మాఫీ చేయాలి

సీపీఎం,తెలంగాణ రైతుసంఘ%శీ% ఆధ్వర్యంలో ధర్నా
ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ/చిల్పూర్:



మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులకు మొదటి విడత,రెండో విడతలో ఈ బ్యాంకు పరిధి రైతులకు ఋణమాఫీ కాలేదని సీపీఎం,తెలంగాణ రైతుసంఘ%శీ% ఆధ్వర్యంలో బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య,చిల్పూర్ సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ అధికారుల తప్పిదాల వల్ల వందలాది మంది రైతులకు టెక్నికల్ సమస్య మూలంగా రుణమాఫీ కాకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వం బ్యాంక్ అధికారులు మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు పరిధిలో రైతుల పంట రుణాలను మాఫీ చేయాలని తిరిగి కొత్తగా రైతులకు ఋణంలు ఇవ్వాలని,బ్యాంక్ లో ఋణం తీసుకున్న రైతు ప్రమాదవశాత్తు చనిపోయిన రైతులు తీసుకున్న ఋణం మొత్తం మాపిచేయాలి,బ్యాంక్ లో ఖాతా ఓపెన్ చేసి చనిపోయిన ఖాతాదారులకు రెండు లక్షలు ఇన్సూరెన్స్ చెల్లించాలి,మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ పరిధిలోలోని 8 గ్రామాలలోని రైతుల సమస్యలు వారం రోజులలో పరిస్కారం చేయకుంటే సీపీఎం,రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులందరిని ఏకం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఆవుల ప్రభాకర్,శివరాత్రి సాలయ్య,ఆవుల లింగయ్య,కాసాని లింగయ్య,సాదం రామరాజు,సు%శీ%క బుచ్చయ్య, శివరాత్రి వెంకటయ్య,కస్తూరి కొమురయ్య,జంగం కట్టయ్య,కట్ట రాజు,వల్లెపు వెంకన్న,మాచార్ల కనుకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల జోలికొస్తే ఊరుకోం

పేదలకు ఇచ్చిన భూములు గుంజుకోవడం దుర్మార్గం
పేద ప్రజలకు అండగా బీజేపీ
జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బీజేపీ అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:





జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ ప్రాంతంలో 2007వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం దాదాపు 371 మంది నిరు పేద ప్రజలకు నివేదన స్థలాలకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అందులో కొంతమంది ఇండ్లు నిర్మించుకోగా, మరి కొంతమంది ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇండ్లు నిర్మించుకోలేకపోయారు. ఇండ్లు నిర్మించుకోక ఖాళీగా ఉన్న భూములను స్థానిక మున్సిపల్ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని అందులో చెత్త వేయడం జరుగుతుందని సంబంధిత బాధితులు వాపోయారు. బాధితులకు మద్దతుగా బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు సంబంధిత ప్రాంతానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన భూములలో అక్రమంగా మున్సిపల్ అధికారులు చెత్త వేయడం దుర్మార్గమని మండిపడ్డారు. మున్సిపల్ పరిధిలోని అనేక ప్రభుత్వ భూములను మున్సిపల్ పాలకవర్గంలోని కొంతమంది కౌన్సిలర్లు అక్రమంగా ఆక్రమించుకున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు పేదలకు ఇచ్చిన భూములలో ఇండ్లు నిర్మించుకోలేదనే నేపంతో వారి భూములను ఆక్రమించుకోవడం సరైన పద్ధతి కాదని బీజేపీ నాయకులు హితువు పలికారు. వెంటనే మున్సిపల్ అధికారులు పేద ప్రజలకు ఇచ్చిన భూముల్లో వేసిన చెత్తను అక్కడి నుండి తీసివేయాలని డిమాండ్ చేశారు లేనట్లయితే పేద ప్రజల పండగ భారతీయ జనతా పార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పైన చర్యలు తీసుకొని ఆ భూములను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు భూమిని ఇస్తామని చెబుతా ఉంటే జమ్మికుంట మున్సిపల్ పరిధిలో మాత్రం పేదలకు ఇచ్చిన భూములను గుంజుకోవడం ఎంతవరకు సమంజసం అని అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో ఉన్న నిరుపేదల భూములను ఆక్రమించుకోవాలని చూస్తే భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ చూస్తూ ఊరుకోదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పల్లపు రవి, కైలాష్ కోటి గణేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికలు స్వరూప, మేక సుధాకర్ రెడ్డి, మోడెం రాజు, బల్సుకురి రాజేష్ గిరివేని విజేందర్, కొండ్లె నాగేష్ , మల్లాడి సమ్మిరెడ్డి, శనిగరపు రవి,ముకుందం సుధాకర్,కన్నెబోయిన బద్రి, కుంభాల వెంకట్రాజ్యం, ఆకుల కిషన్,నాగపురి విజయ్, వీణవంక శివ యాంసాని సమ్మయ్య, తాళ్లపల్లి తిరుపతి కనుమల లక్ష్మి, కొండ్ల సులోచన, జాల రంజిత్, భూ బాధితులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హరితహారం



ప్రజా గొంతుక/ కేసముద్రం /ఆగస్టు/ 1

కేసముద్రం లయన్స్ క్లబ్ ఫాస్ట్ జోన్ చైర్ పర్సన్ గారైన ఎర్నం శ్రీరాములు గారి కుమారుడు నరేష్ గారి జన్మదినం సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల యందు మొక్కలు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో పాస్ట్ జోనల్ మేనేజర్ యర్నం శ్రీరాములు గారు ఊకంటి యాకూబ్ రెడ్డి గారు సభ్యులు మారం సమ్మిరెడ్డి గారు సట్ల శివ భరత్ పరం కోసం శ్రీహరి గారు వెంకటేష్ గారు క్లబ్బు ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి పావని గారు ఉపాధ్యాయులు రాధిక గారు ధనలక్ష్మి గారు సోమలక్ష్మి గారు అపర్ణ గారు అర్చన గారు మరియు కళాశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు

## పోరిక సాయి శంకర్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ముజ్జు షేక్



ప్రజా గొంతుక /కేసముద్రం /ఆగస్టు/ 1

ఈరోజు కేసముద్రం పట్టణ కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పోరిక సాయి శంకర్ గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు ముజ్జు షేక్ ఈ కార్యక్రమంలో మైనార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎండి రషీద్ ఖాన్, నాయకులు సయ్యద్ ఇబ్రహీం, ఎండి గౌస్, ఎండి నసీర్ తదితరులు పాల్గొన్నారు...

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్, గందే రాధిక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీలో మహిళ అని చూడకుండా సీఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి కేవలం బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడమే కాంగ్రెస్ పార్టీ ఏజెండాగా పెట్టుకుందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీని మాట్లాడనివ్వకుండా చేసేందుకే కుట్రలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆగమయితుందని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనపై ప్రజలంతా తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. మహిళా ఎమ్మెల్యేలను ఎక్కడైతే అవమానించారో అక్కడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య, సోషల్ మీడియా రాష్ట్ర నాయకురాలు గోడిశాల పావని గౌడ్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, అపరాధ ముత్యంరాజు, కేసిరెడ్డి లావణ్య, మక్కపల్లి కుమార్, ముక్క రమేష్, కల్లేపల్లి రమదేవి, మారపెల్లి సుశీల, ఎండి ఇమ్రాన్, ప్రతాప కృష్ణతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ సైతం కబ్జాదారుల చేతుల్లో

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) ఆగస్టు 1/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో పోస్ట్ ఆఫీస్ నుండి హెడ్ ఆఫీస్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఫుట్ పాత్ లేకుండా డ్రైనేజ్ మీదనే నిర్మాణాలు చేపడుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే నిర్మాణం పూర్తి కావస్తుంది . పేదవారు చిన్న నిర్మాణం చేపడితే వెంటనే స్పందించి కూల్చివేసే మున్సిపల్ అధికారులు మెయిన్ రోడ్డు మీదనే అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అది చేస్తాం ఇది చేస్తాం అంటూనే వారికి వెసులుబాటు కల్పిస్తూ అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా వారికి సహకరిస్తున్నారు. ప్రజలచే ఏర్పడ్డ ప్రభుత్వాలు అసలు పనిచేస్తున్నాయా ప్రజలు అధికారులను చులకనగ చూస్తున్నారంటే ఇటువంటి సంఘటనలే నిదర్శనం.మరి ఈ రెస్టారెంట్ కి అనుమతులు ఉన్నాయా లేవా అన్నది పక్కన పెడితే అసలు రెస్టారెంట్ కి అనువైన స్థలమేనా దీన్ని ఏ ఒక్క అధికారి కూడా గమనించకపోవడం విచారకరం. డ్రైనేజీ మీదనే ఈ నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది.. డ్రైనేజ్ పై నిర్మాణాన్ని ఆపివేస్తామని నోటీసులు అందజేసి త్వరలోనే కూల్చివేస్తామని 15 రోజులు అవుతుంది మరి నోటీసులు ఇచ్చినరు ఎప్పుడు కూల్చేదెప్పుడు .డ్రైనేజీ పక్కన నిల్చోవాలంటేనే ఇబ్బందికరంగా ఉంటుంది అటువంటిది ఈ స్థలంలో ఈ డ్రైనేజీ మీదనే రెస్టారెంట్ ఏర్పాటు చేస్తుండడంతో పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. మరి మనుషులు తినడం కొరక లేక దేనికొరకు ఈ రెస్టారెంట్ నిర్మాణం .చిన్న చిన్న కాలువలు ఉన్న దగ్గరే అనేక దుర్గంధ వాసన దోమలతో సతమవుతూ ఉంటాము కానీ ఇక్కడ హైవే రోడ్డు పక్కన మెయిన్ డ్రైనేజీ దాని పైననే అనుమతులు లేకుండానే రెస్టారెంట్ నిర్మాణాన్ని చేస్తున్న కొత్తగూడెం మున్సిపాలిటీ వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వారి పనితనానికి నిదర్శనం. అక్రమ నిర్మాణాలు ప్రోత్సవించాం అని చెబుతూనే ఇటువంటివి జరుగుతున్నా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ అధికారులు. ఒక రెస్టారెంట్ నిర్మాణం జరగాలంటే ఫుడ్ ఇన్స్పెక్టర్ మున్సిపాలిటీ పర్మిషన్ ఉండాల్సి ఉంటుంది మరి డ్రైన్ ప్రక్కనే ఈ రెస్టారెంట్ నిర్మిస్తుండడంతో ఫుడ్ ఇన్స్పెక్టర్ పరిమిషన్ ఇవ్వకపోవచ్చు అంటే రెస్టారెంట్ కి అనుమతి లేనట్టే. మరి మెయిన్ రోడ్డు మీదనే ఇంత తతంగం జరుగుతున్న కొత్తగూడం మున్సిపల్ అధికారుల కను దృష్టి పడకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ప్రతి మున్సిపల్ అధికారి ఈ అక్రమ నిర్మాణం జరిగే రెస్టారెంట్ ముందు నుండే మున్సిపల్ ఆఫీసుకి వెళ్లాలి మరి వీరి దృష్టి ఇటు ఒక్కసారైనా పడలేదంటారా? ఒకవేళ పడిన నాకేంటి లే అని అనుకున్నారా ఏమో కానీ నిర్మాణం మాత్రం జోరుగా కొనసాగుతుంది. ఇప్పటికైనా కొత్తగూడెం మున్సిపల్ అధికారులు డ్రైనేజీ పై నిర్మిస్తున్న రెస్టారెంట్ నిర్మాణాన్ని నిలుపుదల చేయవలసిందిగా పలువురు కోరుచున్నారు. కొత్తగూడెం పట్టణంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని మున్సిపల్ అధికారులు చెబుతూనె ఉన్నారు మరి ఇటువంటి అనుమతులు లేని బిల్డింగులు రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు ఉంచుతారా తీసివేస్తారా ప్రజలకు ఈ ప్రభుత్వ అధికారులు ఏమి సమాధానం చెబుతారో వేచి చూడాల్సిందే. కొత్తగూడెం మున్సిపాలిటీ అవినీతి పై సందేహాలు వెలిబుచ్చిన సేవ్ కొత్తగూడెం నాయకులు కూడా స్పందిస్తే ప్రజల దృష్టిలో హీరోలు అవడం ఖాయామే. కొత్తగూడెం టౌన్ ప్రజలందరూ ఇటువంటి సంఘటనలను గమనిస్తూనే ఉంటారు. ఇప్పటివరకు అసలు నిర్మాణానికి దరఖాస్తు కూడా అందలేదని మున్సిపల్ అధికారులు చెప్పడం గమనహారమే. జిల్లా రెవెన్యూ అధికారులైన స్పందించి ఈ అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేయవలసిందిగా ప్రజలు కోరుచున్నారు.

## ఎన్ ఎస్ యు ఐ మండల ఉపాధ్యక్షుడిగా తూర్పాటి శేఖర్



ముఖ్యతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 01/08

హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ యు ఐ మండల ఉపాధ్యక్షుడిగా తూర్పాటి శేఖర్ ను ప్రకటించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి హాజరై తగు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులకు అందజేయడంలో ఎన్ ఎస్ యు ఐ విభాగము మరియు యూత్ కమిటీలు ముఖ్యపాత్ర పోషించాలని నిబద్ధతతో అందరూ కలిసి పనిచేయాలని ఎన్ ఎస్ యు ఐ లో రాణించిన ఎంతోమంది ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వైనాల కుమారస్వామి ,కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కాదు నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొమ్ముల విష్ణు ,యూత్ నాయకులు ముస్కుల నరేష్ రెడ్డి, పల్లెబోయిన రాజు, కుమారస్వామి, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎడవల్లి విజేందర్రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ నక్కల లింగారెడ్డి అనుముల మండలం ( హాలియా మున్సిపాలిటీ )

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గ,అనుముల మండలం, (హాలియా మున్సిపాలిటీ)లో మిర్యాలగూడ రోడ్డు, మీనాక్షి హోటల్ సమీపం నందు, కడమంచి అనుమంతు- ఈదమ్మా, కుమారుడు కడమంచి శ్రీను -ప్రమీల, నూతన నిర్మించుకున్న గృహమున ఓపెనింగ్ కొరకు ముఖ్య అతిథిగా, ఎడవెల్లి విజయేందర్ రెడ్డి హాజరయ్యారు. వారి తోపాటు, ఎడవెల్లి మహేందర్ రెడ్డి,,సైదులు,సురభి రాంబాబు, పేర్ల జాన్ మార్కు, పాస్టర్ దయాకర్ రావు, పాస్టర్ దుబ్బ డేవిడ్ రాజు, నంద్యాల ఎలీషారావు, పాస్టర్ రవి, పాస్టర్ అజరియా, గృహప్రవేశము, రిబ్బన కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గృహప్రవేశం సందర్భంగా, క్రీస్తు సంఘం హాలియా వారు పాస్టర్ పేర్ల జాన్ మార్కు సంఘస్తులతో కలిసి,ప్రేయర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో పాస్టర్ దయాకర్ రావు. గృహప్రవేశం నుద్దేశించి, ప్రసంగించారు తదనంతరం పాస్టర్లు ప్రేయర్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు సంఘము, సంఘ సభ్యులు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గ కేంద్రంలో గల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క చేతులమీదుగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.కరోనా సమయంలో అమ్మ ఫౌండేషన్ మధిర ప్రజలకు అండగా ఉండి నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందించడం జరిగిందన్నారు.దివ్యాంగులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిల్ అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారి ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపాలిటీ కౌన్సిలర్ కోనధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి అద్దంకి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరం శెట్టి నాగభూషణం కర్నాటి రామారావు నిడమనూరు వంశీకృష్ణ పాటిబండ్ల సత్యం బాబు పారుపల్లి విజయ్ కుమార్, షేక్ జహంగీర్ తలుపుల వెంకటేశ్వర్లు మాగం ప్రసాద్ కోట నాగరాజు మోదుగు బాబు పల్లపోతు ప్రసాద్, తన్నీరు రామకృష్ణ, సిద్ధంశెట్టి సందీప్ ఆదిములం శ్రీనివాసరావు మైలవరపు చక్రి మరియు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఏర్పాటు చేయాలని ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని కోర్టు ముందు 10 వ రోజుకు చేరిన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బార్అసోసియేషన్ అధ్యక్షులు ఉడగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అశాస్త్రమైనటువంటి జీవో నెంబర్ 50 రద్దు చేయాలని గత పది రోజులుగా శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కార దిశగా కృషి చేయాలని కోరినారు. అన్ని రకాలుగా సౌకర్యాలు ఉన్నటువంటి చౌటుప్పలలో కాదని రామన్నపేటలో ఏర్పాటు చేయడం వల్ల కక్షిదారులకు అన్ని రకాలుగా ఇబ్బందులు గురవుతారని తెలిపినారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జిల్లా రమేష్, కోశాధికారి పీ మహిపాల్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ అల్లి స్వాతి జక్కర్తి శేఖర్ సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎల్లమోని శ్రీనివాస్, బాల్యం వెంకట చలపతి, తడక మోహన్, ఎస్సార్ బిక్షపతి, వాకిటి నరసింహారెడ్డి,పి బిక్షమయ్య, కానుగు వెంకటయ్య, పాల పరమేష్, రవీందర్, బడుగు శ్రీకాంత్,ఎండి ఖయ్యాం పాషా, డి శ్రీశైలం, సత్యనారాయణ, అవ్వారు చైతన్య, జ్యోతి,భరత్, తదితరులు పాల్గొన్నారు.

# గురువారం ఆగస్టు మొదటి తేదీ 2024 నుంచి ఫాస్ట్‌ట్యాగ్ నిబంధనల్లో మార్పులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి




ఆగస్టు మొదటి తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. దీని కోసం ప్రజలు తమ ఫాస్టాగ్ ఖాతాలో కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుంది. లేకపోతే వారికి టోల్ ప్లాజా వద్ద కొన్ని సమస్యలు ఎదురవుతాయి. మీరు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే మీ ఫాస్టాగ్ బ్లాక్‌లిస్ట్ అవుతుంది. కాబట్టి ఈ విషయాల్లో మీరు కచ్చితంగా జాగ్రత్తగా ఉండాల్సిందే.కొత్త ఫాస్టాగ్ రూల్ ఏంటి?ఫాస్టాగ్‌కి రూల్స్‌లో వచ్చిన అతిపెద్ద ఛేంజ్ ఏంటంటే మీరు కేవైసీ ప్రాసెస్‌ను అప్‌డేట్ చేయాలి. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (యన్ హెచ్ ఎ ఐ) కొత్త నిబంధన ప్రకారం ఐదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం నుంచి వాడుతున్న ఫాస్టాగ్ ఖాతాలను మార్చాలి. దీని కోసం ఫాస్టాగ్ యూజర్లు తన ఖాతా ఇన్సూరెన్స్ తేదీని చెక్ చేయాలి. అవసరమైతే దాన్ని మార్చుకోవాలి.అదే సమయంలో మూడు సంవత్సరాల వయస్సు ఉన్న ఫాస్టాగ్ ఖాతాలు వారి కేవైసీని మళ్లీ అప్‌డేట్ చేయాలి. ఫాస్టాగ్ సేవ కోసం కేవైసీ పూర్తి చేయడానికి గడువు అక్టోబర్ 31వ తేదీ వరకు ఉంది. యూజర్లు, కంపెనీలు తమ ఫాస్టాగ్ ఖాతా కేవైసీ అప్‌డేషన్ ప్రక్రియను అక్టోబర్ 31వ తేదీ నాటికి పూర్తి చేయవచ్చు. అయితే మీ ఫాస్టాగ్ ఖాతా కేవైసీ ప్రక్రియ ఆగస్టు 1వ తేదీ నాటికి ఒక్కసారి కూడా పూర్తి కాకపోతే అది వెంటనే బ్లాక్ లిస్ట్ అవుతుంది. మీ ఫోన్ నంబర్‌ని ఫాస్టాగ్‌కి లింక్ చేయండి ఫాస్టాగ్ నిబంధనలలో మరో మార్పు ఏమిటంటే మీ ఫాస్టాగ్ ఖాతా మీ వాహనం, వాహన యజమాని ఫోన్ నంబర్‌కు లింక్ చేయాలి. ఏప్రిల్ నుంచి ఒక్క వాహనానికి మాత్రమే ఫాస్టాగ్ ఖాతాను వినియోగించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీనితో పాటు వాహనం రిజిస్ట్రేషన్ నంబర్‌కు ఖాతాను లింక్ చేయడం కూడా అవసరం. ఇందుకోసం వాహనం ముందు, పక్క ఫొటోలను కూడా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 1న లేదా ఆ తర్వాత కొత్త వాహనం కొనుగోలు చేసే వారు వాహనం కొనుగోలు చేసిన మూడు నెలల్లోగా తమ రిజిస్ట్రేషన్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవాలి.

# ఎస్సీల వర్గీకరణకి సుప్రీం కోర్ట్ లో అనుకూలంగ తీర్పు

## ఎమ్మార్పియిస్ నేతల సంబరాలు




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీ%శీ% మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిడం జరిగింది. అనంతరం నాయకులు మిఠాయిలు ఒకరికి ఒకరు పంచుకున్నారు. 30ఏండ్ల సుధీర్ఘ ఉద్యమంలో అనేక అవమానాలు, అనేక కుట్రలు, చేస్తూ జాతిని విచ్చనం చేయాలని ప్రయత్నం ఎంత చేసిన మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఏ ఒక్క రోజూ ఉద్యమాన్ని పక్కకు పెట్టకుండ వర్గీకరణ సుప్రీం కోర్ట్ లో తీర్పు వచ్చే వరకు పోరాటం చేసిన నేత మంద కృష్ణమాదిగ అని అన్నారు. మాదిగల ఉద్యమ చరిత్రని సమాజం ముందు గర్వంగా నిలబెట్టిన నాయకుడు మందకృష్ణ మాదిగ మాత్రమే మాదిగల హక్కుల కోసం పుట్టిన ఈ సంఘం అనేక సంక్షేమ ఫాలలాలు అందే విధంగా పోరాటం చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ఎఫ్ వివిధ విద్యార్థి, ప్రజా, కుల సంఘాలు నాయకులు మహేష్,వెంకటేష్,సాంబయ్య,అడ్వాకెట్ మస్తాన్,వెంకటయ్య,శంకర్, తిరుపతయ్య, బాల్ రాజు,కృష్ణ,కొండల్, భరత్,ప్రవీణ్,బర్పటి రాజు,మల్లేష్, బుద్దుల మల్లయ్య,ప్రశాంత్, మహేష్, గణేష్,ఉప కులాల నాయకులు కొండపల్లి వెంకటయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను అరికడదాం

**సమాజాన్ని కాపాడుదాం**

**మధిర సీఐ మధు చేతుల మీదుగా పోస్టర్ విడుదల.**

**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు**




భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడుదాం అనే కార్యక్రమం తో యువతలో చైతన్యాన్ని నింపడానికి డివైఎఫ్ఐ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది.అందులో భాగంగా డివైఎఫ్ఐ మధిర రూరల్ టౌన్ కమిటీల ఆధ్వర్యంలో మధిర సీఐ మధు చేతుల మీదుగా మాదకద్రవ్యాల పోస్టర్ విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉంది దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు నైపుణ్యం అవసరం, దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం మార్పు రావాల్సింది యువతలో మార్పు తేవాల్సింది కూడా యువతే. దురదృష్టవశత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తెలియాడి జ్ఞానాన్ని విచక్షణను శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారు, గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాల వినియోగం వలన యువశక్తి పెడదారి పడుతుంది. యువతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించనుంది, దీనికి తోడు ప్రభుత్వం కూడా వీటిని పూర్తిగా నిషేధించే విధంగా చట్టం చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ గంజాయి దందా విస్తరిస్తుంది, అంతేకాదు ఖమ్మం జిల్లాలో మాదక ద్రవ్యాలు వివిధ రాష్ట్రాల సరిహద్దుల నుంచి పూర్తిగా విస్తరిస్తున్నాయి బడి పిల్లల నుంచి కాలేజీ వరకు ఈ మహమ్మారి చేరుకుంది, బడి పిల్లల నుంచి యూనివర్సిటీ దాకా రోజు కూలి నుంచి సాఫ్ట్వేర్ ఉద్యోగుల వరకు ముఖ్యంగా సినీ ప్రముఖులు వ్యాపారవేతలే కాకుండా మధ్య తరగతి ఈ మత్తు మహమ్మారికి బానిసలౌతున్నారు, సామాజిక న్యాయం, సాధికారతపై ఏర్పాటైన పార్లమెంటరీ స్థాయి నివేదిక ప్రకారం రాష్ట్రంలో 29 లక్షల మంది మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిసింది గంజాయి కొనడానికి డబ్బుల్వి లేదని కన్నవారిని కడ తీర్చిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి, పూర్తిస్థాయిలో మధిర నియోజక వర్గం జిల్లా లో ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు విద్య సంస్థలలో సదస్సులు ప్రభుత్వం నిర్వహించాలని పూర్తి అవగాహన తీసుకురావాలని మాదకద్రవ్యాలు వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని పీడియాట్లు నమోదు చేయాలని యువతను కాపాడాలని మధిర సీఐ ద్వారా పోస్టులు విడుదల చేయడం జరిగింది ఈ మహమ్మారిని తరిమికొట్టేందుకు డివైఎఫ్ఐ జిల్లాలో 01 నుంచి ఆగస్టు 18 వరకు జిల్లాలో సదస్సులు ర్యాలీలు మరియు సంతకాలను సేకరణలు సేకరించి గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై యువతను మంచి దారిలో నడిపించేందుకు సయశక్తుల ప్రయత్నం చేస్తామని అన్నారు. మధిర సీఐ మధు స్పందించి డివైఎఫ్ఐ తీసుకున్న నిర్ణయం మంచిది, గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలంటే జిల్లాలో ఉన్న అందరి సాకారం అవసరమని గంజాయి మొక్కలు నాటే వారిపై డ్రగ్స్ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని చట్టపరమైన కేసులు నమోదు చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య తీసుకున్న గంజాయి డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం యువతను ఈ మాదక ద్రవ్యాల పై చెడు దారిన పట్టకుండా అందరి సహాయ సహకారాలు అవసరమని డివైఎఫ్ఐ నిర్వహించే సదస్సులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిస్తూ భాగస్వాములు కావాలని డివైఎఫ్ఐ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు షేక్ సైదులు డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ కన్వీనర్ తెల్లప్రోలు మానస టౌన్ నాయకులు ఆనంద్, నరేష్ వాడిత్య హరి షేక్ ఖదర్ వాడపల్లి మురళి పడకంటి మురళి అంజి,కార్మిక సంఘం నాయకులు పల్లెకంటి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# పునర్వసునక్షత్రంసందర్భంగాశ్రీసీతా రాములవారి కళ్యాణం.



ఆలయమేనేజర్,సురేందర్ రాజు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా షాప్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లఎర్రవల్లి మండలం,శ్రీ బీచుపల్లి పుణ్యక్షేత్రంలో కృష్ణా నది సమీపాన వెలసిన శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం లో ఆగస్టు,08-2024శని వారం పునర్వసునక్షత్రం సందర్భంగాశ్రీసీతారాములకళ్యాణంఅంగరంగ వైభోగంగా జరుగున నీ ఆలయం మేనేజర్ సురేందర్ రాజు భక్తులకు ప్రజలకుతెలియజేశారు.కళ్యాణమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికల్యాణమహోత్సవాన్ని కనులారా వీక్షించి,ఆనందించగలరని,కళ్యాణంతదనంతరం దేవాలయమునకు విచ్చేసినభక్తులకుమరియు కళ్యాణమునకు విచ్చేసిన భక్తులందరికీ హైదరాబాద్ కు చెందిన రుద్ర వికాస్ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలియజేశారు.

# అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం

**ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని, రామన్నపేట లో సబ్ కోర్టును ఏర్పాటు చేస్తూ వెలువడిన జీవో యాభైను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అఖిలపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు చౌటుప్పల పురపాలక సంఘం అధ్యక్షులు వెన్ రెడ్డి రాజు పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో చౌటుప్పల్ రెండవ రెవిన్యూ డివిజన్ అన్నారు.ఈ ప్రాంతంలో ఏసీపి కార్యాలయం ఉందని అన్నారు. దినదిన అభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ రెవిన్యూ డివిజన్లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని అన్నారు 60 శాతం కేసులున్న చౌటుప్పల్ ను కాదని 40 శాతం కేసులు ఉన్న రామన్నపేటకు తప్పుడు సమాచారంతో జీవో నెంబర్ 50 తీసుకువచ్చి మంజూరు చేయడం సరైనది కాదని తక్షణం పునర్ సమీక్షించుకొని చౌటుప్పల్కు సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్ భత్తుల శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నరసింహ గౌడ్ బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గుణమోని వెంకటేశం టిడిపి అధ్యక్షులు సుర్వి జంగయ్య గౌడ్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు నాయకులు పబ్బు రాజు గౌడ్ ఎండి పాషా బూరుగు కృష్ణారెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి బడుగు లక్ష్మయ్య ముత్యాల భూపాల్ రెడ్డి సాయిలు చిరంజీవి ఐలు జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్ సహాయ కార్యదర్శి ఎండి ఖయ్యూం నల్ల పర్వతాలు రాజాపేట వెంకటేశం బొడ్డు అంజిరెడ్డి కాసుల వెంకటేశం చెరుకు లింగస్వామి డివైఎఫ్ఐ నాయకులు పల్లె మధు యాట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి గ్రామానికి చెందిన నల్లాల రమణ ఇటీవల గుండెపోటుతో మరణించినాడు రామకృష్ణాపూర్ జడ్పీ హైస్కూల్ 1990%-%91 పదో తరగతి పూర్వ విద్యార్థులు మిత్రులు బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం వారి కుటుంబ సభ్యులకు అందించారు.గురువారం పెద్ద కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.



## ప్రపంచ ఆటో కార్మిక దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించిన నవత ఆటో యూనియన్



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నవత ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మోడెం సురేష్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటో దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు అనంతరం మహేశ్వరి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో నెక్కొండ బిఆర్ఎస్ పార్టీ సింగల్ విండో చైర్మన్ మారం రాము, మాజీ సింగల్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాల్ రెడ్డి , చెన్నకేశవులు, సిపిఐ మండల అధ్యక్షులు పాల్గొన్నారు నెక్కొండ తాసిల్దార్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ముఖ్య అతిథులుగా హాజరై అనంతరం వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు యూనిఫామ్ ధరించాలని ప్యాసింజర్ గమ్యానికి చేర్చేటప్పుడు జాగ్రత్త వహించాలని మద్యం ఇతర మత్తు పదార్థాలు సేవించి ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా చేయకూడదని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ ఉండాలని ప్రయాణికులకు ఏదైనా సంఘటన జరిగినప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ తప్పనిసరి అని సూచించారు ఈ కార్యక్రమంలో నెక్కొండ, చంద్రగొండ, పెద్దకొర్పోల్, దిక్షకుంట్ల, అమీనాబాద్ , ఏనుగల్లు అధ్యక్షులు మరియు నెక్కొండ మండల నవత ఆటో యూనియన్ డ్రైవర్లందరూ పాల్గొన్నారు

## ప్రాణాలర్పించిన ఎంఆర్‌పిఎస్ నేతలకు ఈ విజయం అంకితం



మంద కృష్ణమాదిగ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

న్యాయం, ధర్మం కోసం 30 ఏళ్లుగా పోరాటం చేసి విజయం సాధించామనిఎంఆర్‌పిఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ సంతోషం వ్యక్తం చేశారు. ఎస్‌సి వర్గీకరణ అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడారు. వర్గీకరణ కోసం ఎంఆర్‌పిఎస్ 30 ఏళ్లుగా పోరాటం చేస్తోందన్నారు. మా జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు ఎంఆర్‌పిఎస్ పోరాటం చేసిందని, 30 ఏళ్ల పోరాటంలో ఎంతోమంది ఎంఆర్‌పిఎస్ నేతలు ప్రాణాలు కోల్పోయారన్నారు.ఉద్యమంలో ప్రాణాలర్పించిన ఎంఆర్‌పిఎస్ నేతలకు ఈ విజయం అంకితమని, అనుకూల తీర్పునిచ్చిన జడ్జిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రక్రియ వేగవంతానికి చొరవ తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు అని చెప్పారు. గతంలో ఉమ్మడి ఎంపిలో ఎస్‌సి వర్గీకరణ చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని, ఎపిలో చంద్రబాబు నాయుడు సిఎంగా ఉండడంతో వర్గీకరణ అమలు జరుగుతోందని, ఎస్‌సి వర్గీకరణ చేసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు వర్గీకరణ చేయకపోతే వేలాది ఉద్యోగాలు వచ్చేవి కాదన్నారు. న్యాయం బతికిందంటే ఆ రోజు చంద్రబాబు తీసుకొచ్చిన చట్టం వల్లే అని మంద కృష్ణ మాదిగ చెప్పారు. అధర్మమే తాత్కాలికమైనదని, ధర్మమే గెలుస్తుందని ఆనాడే చెప్పానని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. ఏనాటికైనా ధర్మమే గెలుస్తుందని 2004 నవంబర్ 5న చెప్పానని గుర్తు చేశారు.

# సుప్రీం కోర్టు తీర్పు తో అంబరాన్ని అంటిన మాదిగల, ప్రజా స్వామిక వాదుల సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలోఈరోజు యస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంతో భువనగిరి - మోత్కూర్ రహదారి వద్ద ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ అన్యాయం మీద - న్యాయం...అధర్మం మీద - ధర్మం...అసత్యం మీద - సత్యం...ఓటమి మీద - విజయం...గెలిచింది..అని ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగలు, ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయరంగాల్లో నష్టం జరుగుతుందని యస్సీ లను ఏ, బీ, సీ, డీ లుగా వర్గీకరించడం ద్వారా అన్నీ ఉపకులాలకు అన్నిరంగాల్లో న్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పియస్ ను 1994 లో ఏర్పాటుచేసి ముప్పై ఏళు ్లగా సబ్బండ వర్గాల సహకారం తో అలుపెరుగని పోరాటం చేశారని ఈ పోరాటంలో ఎందరో మాదిగ బిడ్డలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది, గత ప్రభుత్వాలు సహకరించక పోవడం వాళ్ళ ఈ పోరాటానికి 30 ఏళ్ళు పట్టిందన్నారు సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టిందని సామజిక న్యాయం వైపు నిలబడిందని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమని ముప్పై ఏళ్ళు ఉద్యమాన్ని నిలబెట్టిన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సంకల్పానికి ఇది నిదర్శనం అని అన్నారు ఈ తీర్పు ద్వారా దీనికి సహకరించిన సబ్బండ వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు ప్రతీ ఒక్కరికి పేరు, పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ఈ సంబరాల కార్యక్రమంలోఎమ్మార్పియస్, యం యస్ పీ నాయకులు గట్టు రాములు మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ,యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,జూబ్లీహిల్స్ మహేష్ మాదిగ,సీనియర్ నాయకులు మందుల ఈసాక్ మాదిగ, సుంచు శ్రీనివాస్ మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, గట్టు శ్రీరాములు మాదిగ, గంధమల్ల రమేష్ మాదిగ,యం. ఈ. ఎఫ్ నాయకులు ఆడెపు భిక్షపతిమాదిగ యూత్ నాయకులు గట్టు విజయ్ మాదిగ, బొడ్డు ప్రభాకర్ మాదిగ,సూరారం నవీన్ మాదిగ,గట్టు అజయ్ మాదిగ,దుప్పెల్లి రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





# వీరతెలంగాణ సాయుధ పోరాట యోధుడు

### విప్లవ దృవతాకామ్రేడ్ కాచం కృష్ణమూర్తి"

### ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఈరోజు ఆగస్టు 1 తేదిన అమరజీవి కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 18 వ వర్థంతి తెలంగాణ సాయుద పోరాట విప్లవ యోదుడు నాటి భూస్వామ్య నిజాం రజాకారు దౌరన్యాలను ఎదిరించేలా ప్రజల్లో విప్లవాగ్ని రగిలించిన దీరుడు ప్రజలకోసం అనేక అటుపోట్లు నిర్భందాలను అదిగమించి పీడిత ప్రజల పక్షాన నిలిచిన ప్రియతమ నేత మహోత్తర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో సముచిత పాత్రను పోషించారు ఆయుధాలను సమకూర్చుడంలోను తన ధళసభ్యులను ఉత్సహా పరచడంలోను విపత్కర పరిస్థితి ఎదురైనపుడు మెలకువగా చాకచక్యంగా వ్యవహరించడంలో నూ బహునేర్పరి

నేటి తరానికీ కృష్టమూర్తి జీవితం ఆదర్శం ఆయన జీవిత చరిత్ర ప్రజా ఉద్యమంలో నేను అనే పుస్తకాన్ని ప్రతి ఒకరు చదవాలి ఆయన నడిచిన పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలి అని ఆత్మకూరు ఎం మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడారు ఆత్మకూరు ఎం మండలంలో కురెళ్ళా , పల్లేర్ల గ్రామాలలో కాచం కృష్ణమూర్తి గారి చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించినారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్దర్శులు తుమ్మాలగూడెం యాదయ్య,గుండెబోయిన స్వామి,మండల కమిటీ సభ్యులు నాయిని కృష్ణ రెడ్డి, బాషబోయిన రాములు,నాయిని రాం రెడ్డి నాయిని యాది రెడ్డి,బండ బీరయ్య , కురేళ్ళ నర్సయ్య మారుపాక సత్తయ్య, లోడీ గోపాల్ ,నోముల స్వామి,బొందుల మాత్యగిరి,మహేష్, నవీన్,నిమ్మల చంద్రమ్మ, కంబాలపల్లి సొమ్మక్క,పిట్టల రామలక్ష్మి తదితరుల పాల్గోన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



ప్రజా.గొంతుక న్యూస్/ చౌటుప్ప

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కారించా లని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు గురువారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తమ సమస్యల కోసం ధర్నా చేస్తున్న తమ ఉపాధ్యాయులకు మద్దతు ప్రకటిస్తూ నిరసన చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు గత 11 సంవత్సరాలుగా ఒకే చోట పని చేస్తూ కుటుంబాలకు దూరంగా బదిలీలు లేక అవస్థలు పడుతున్నారని తమకు వెంటనే బదిలీలు పదోన్నతులు చేపట్టాలని %శీరిశీ% పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని హెల్త్ కార్డులు జారీ చేయాలని ఖాళీగా ఉన్న పీజీటీ టీజీటీ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిరసన కార్యక్రమం లో ప్రిన్సిపల్ మరియు పిజిటి టీజిటి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి భేషరత్తుగా క్షమాపణ చెప్పాలి



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ )ఎం)

అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి భేశరత్తుగా క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు శ్రీమతి సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి డిమాండ్ చేశారు గురువారం ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిండు అసెంబ్లీలో ఆడబిడ్డను కన్నీరు పెట్టించే విధంగా మాట్లాడడం రేవంత్ రెడ్డికి తగదు అన్నారు మహిళల సహనాన్ని పరీక్షించొద్దని మహిళా లోకం కన్నెర్ర చేస్తే ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు మహిళలను రేవంత్ రెడ్డి గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు వెంటనే మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వాక్యాలను అసెంబ్లీ సాక్షిగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ యాస కవిత మాజీ జిల్లా రైతుబంధు డైరెక్టర్ బీసు ధనలక్ష్మి పద్మ శశికళ సంగీత లక్ష్మి అండమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

## భారీ కొండ చిలువ భయభ్రాంతులకు గురైన ప్రయాణికులు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామాం చంద్రుగొండ క్రాస్ రోడ్డు లో కొండచిలువ ప్రత్యక్షం కావడంతో పాదచారులు భయభ్రాంతులకు గురయ్యారు ఈ విషయం తెలుసుకున్న గ్రామ రైతులు అక్కడికి చేరుకొని ఏట్టకేలకు కొండచిలువను ధైర్యంతో ముందుకు వచ్చి చంపేశారు ఆ ప్రాంతంలో ఇది మూడవసారి అని గ్రామ ప్రజలు చెప్పారు కొండచిలువ ప్రత్యక్షం కావడం గతంలో ఇలాగే కనిపించగా పాదచారులు చంపేశారని మరోసారి వరి కోత మిషన్ లో పడి చనిపోయిందని పక్కనే ఉన్న పెద్ద గుట్టలో తల్లి కొండచిలువ ఉంటుందని పిల్లలను పెట్టి ఉండవచ్చని భావిస్తున్నారు ఈ ప్రాంత రైతులు ప్రజలు సాయంత్రమయిందంటే చంద్రుగొండ, గొల్లపల్లి, బంజరపల్లి, గేటు పల్లి, గ్రామాలకు వెళ్లాలంటే పాదాచార్లకు వాహనదారులకు భయం భయంగా ఉంటుందని ఆటవి శాఖ అధికారులు కొండచిలువలను గుర్తించి వాటిని అడవి ప్రాంతాలకు తరలించాలని ఈ ప్రాంత రైతులు ప్రజలు అధికారులను కోరుతున్నారు



# సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా పాస్టర్ మీసాల గోవర్ధన్ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: స్థానిక సూర్యాపేట విజయ కాలనీ సిలోయం వర్షిప్ సెంటర్లో జరిగిన నూతన కమిటీ గురువారం ఎన్నికైంది.సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు కాసర్ల శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్నికైన నూతన కమిటీ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కాసర్ల శ్రావణ్ కుమార్, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ సెల్వి కొత్తపల్లి, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ సామేలు గుండు, అడ్వైజర్స్ ధరావత్ లాజర్, నాయక్ బి, ప్రభుదాస్, జిల్లా అధ్యక్షునిగా పాస్టర్ మీసాల గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రెవరెండ్ గడ్డం దేవిద్రాజు, వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ రేమడాల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా రెవరెండ్ కాపర్తి సైమన్, ట్రెజరర్ రెవరెండ్ డాక్టర్ పూజర్ల సామెల్ కిరణ్, జాయింట్ సెక్రెటరీ రెవరెండ్ కోయిలపగు సైమన్, చీఫ్ కోఆర్డినేటర్ రెవరెండ్ కే లోతు చంద్రశేఖర్, మీడియా కన్వీనర్ రెవరెండ్ జె, సామెల్సన్, సభల కన్వీనర్ రెవరెండ్ మిర్యాల పాకిరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గి జి రాంబాబు, ఆనోక్ పీటర్ నూతనంగా ఎన్నికైయ్యారు.మాజీ జిల్లా అధ్యక్షుడు కాసర్ల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో పాత కమిటీ కాలపరిమితి అయిపోయినందున నూతన కమిటీని జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాల అధ్యక్షులని పెద్దలని పాస్టర్ లందరినీ పిలిచి ఏకగ్రీవంగా అధికారికంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పాస్టర్లు భారీగా 500 మంది హాజరయ్యారు. నూతన కమిటీకి పెద్దలు ప్రార్థన చేసి ఆశీర్వాదాలు ఇచ్చారని వారన్నారు.






నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పాస్టర్ మీసాల గోవర్ధన్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి జిల్లా నాలుగు నియోజకవర్గాల అధ్యక్షులు 26 మండలాల అధ్యక్షులకి నాలుగు పట్టణ కమిటీల అధ్యక్షులకి పాస్టర్ లందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు గతంలో సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడి గా రెండు సంవత్సరాలు పనిచేశానని సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షునిగా ఐదు సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని ఒక పెద్ద బాధ్యతని నా మీద ఉంచిన జిల్లా క్రైస్తవ సమాజపక్షంగా నిలబడి కమ్యూనిటీ అభివృద్ధి కోసం ఐక్యత కోసం పని చేస్తానని వారన్నారు జిల్లా క్రైస్తవ సమాజానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిషప్ ఏ జె సామిల్, కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు బిషప్ జె, సుదర్శనం, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ తల కప్పుల సుధాకర్, తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు రెవరెండ్ జిల్లా సామ్సన్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రవరెండ్ జలగం దేవిద్రాజు, ప్రధాన కార్యదర్శి కే కరుణాకర్, సూర్యాపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సాల్మన్ లింగ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోక ఏసురత్నం, ఉపాధ్యక్షుడు జలగం పీటర్ బాబు, సూర్యాపేట మండల అధ్యక్షులు సొలోమోన్ రాజు, పినపాడు అధ్యక్షులు పేరాల రాజరత్నం, జిల్లాలో ఆత్మకూరు వర్కింగ్ ప్రెసిడెంట్ కోట సామ్సన్, మచ్చ ఏసు పాదం, బొడ్డు మత్తయి, అన్ని మండలాల అధ్యక్షులు నాలుగు పట్టణాల అధ్యక్షులు భారీ ఎత్తున పాస్టర్లు పాల్గొన్నారు

## బదిలీ అయిన కార్యదర్శి శ్రీనివాస్ కు బదిలీ అయి వచ్చిన కార్యదర్శి పృధ్వి కి సన్మానం చేసిన మాజీ తాజా సర్పంచ్ లగ్గాని రమేష్"




ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు ( ఎం)

ఆత్మకూరు మండలం పరిధిలో పారుపల్లి గ్రామంలో 5 సంవత్సరాలు పంచాయతీ కార్యదర్శి గా తన విధులు భాద్యతలు నిర్వహించి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా....తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు బదిలీ పై వెళ్తున్నటువంటి పంచాయతీ కార్యదర్శి నిలిగొండ శ్రీనివాస్ కు మరియు బదిలీ పై వచ్చినటువంటి పంచాయతీ కార్యదర్శి పృధ్వి కి ఘనంగా సత్కరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ ఐలేని నర్సిరెడ్డి వార్డ్ మెంబెర్లు,చవ్వ ఉప్పలయ్య, దయ్యాల రమేష్,పడకండి సరస్వతి , టీఆరెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, లగ్గాని కృష్ణమూర్తి,బిజ్జాల సోమరాజు,లగ్గాని చిన్న నర్సయ్యగ్రామపంచాయతీ సిబ్బంది కరోబార్ బిజ్జాల విజయ్ కుమార్ ఎలెక్ట్రిషన్ పోలేపాక చంద్రయ్య పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు







వైరా మండలంలోని తాటిపూడి పంచాయతీ పరిధిలో జింకల గూడెం మరియు తాటిపూడి అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగిందిపుట్టిన వెంటనే ముర్రుపాలు పిల్లలకు ఇవ్వడం వల్ల ప్రయోజనాలు మరియు పాలిచ్చే పద్ధతులు బాలింత తీసుకోవాల్సిన జాగ్రత్తలు 'మరియు ఆహారం గురించిగర్భిణీ తీసుకోవలసిన ఆహారం మరియు జాగ్రత్తలు గురించి సిడిపిఓ జింకలగూడెం నందు తల్లులకు వివరించడం జరిగిందిఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం కొనసాగించాలని తెలియజేయడం జరిగిందితాటిపూడి అంగన్వాడి కేంద్రం మనలో ఎసిడిపిఓ ధనమ్మ హాజరైనారు.మరియు వైరా మున్సిపాలిటీ పరిధిలో వైరా 10వ సెంటర్ మరియు రెండో సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమానికి సూపర్వైజర్ మాలతి హాజరైనారుహెల్త్ డిపార్ట్మెంట్ నుంచి సిహెచ్ఓ ధనలక్ష్మి హాజరైనారు.ఈ వారోత్సవాలు ఆగస్టు ఒకటో తారీకు నుంచి ఏడో తారీఖు వరకు జరుగుతాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జింకల గూడెం అంగన్వాడి టీచర్ పాప కంటి అరుణ వివిధ అంగన్వాడి సెంటర్ల టీచర్లు ఆయాలు పిల్ల తల్లులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవి ని కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మహా-బాద్ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ కేంద్ర రైల్వే మినిస్టర్ అశ్విని వైష్ణవ్ ని కలిసి నెక్కొండ రైల్వే స్టేషన్లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అలాగే ఇంటర్సిటీ ఏక్స్ ప్రెస్ రైలును తిరిగి పునరుద్ధరించి శాశ్వతంగా ఆల్టింగ్ ఇవ్వాలని నెక్కొండ రైల్వే స్టేషన్ ఏడు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక రైల్వే స్టేషన్ కావడంతో నూతనంగా శాతవాహన, చార్మినార్,నవజీవన్, షిరిడి, కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఏక్స్ ప్రెస్ లను నెక్కొండ లో హాల్టింగ్ ఇవ్వాలనీ వినతి పత్రం అందించిన నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి , మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ ,ఈ సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రివర్యులు అశ్విని వైష్ణవి సానుకూలంగా స్పందించారని జిఎం తో మాట్లాడి వివరాలు తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారుఅదేవిధంగా నెక్కొండ రైల్వే స్టేషన్ లోని పలు సమస్యలపై స్పెషల్ ఆఫీసర్ని నియమించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ , పర్వతగిరి మాజీ జెడ్పిటిసి సింగులాల్ , తదితరులు పాల్గొన్నారు

## ఉరివేసుకొని విద్యార్థి ఆత్మహత్య

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం

ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడిన సంఘటన మండలంలోని మల్యాల గ్రామంలో వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై రాఘవేందర్ గౌడ్ తెలిపిన వివరాలు ప్రకారం మల్యాల గ్రామ శివారులోని మామిడితోటలో మృతుడు కొమ్ము చంద్రశేఖర్ (13) కుటుంబం నివాసం ఉంది చంద్రశేఖర్ బొమ్మలరామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు బుధవారం ఇంట్లో ఎవరూ లేరు సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలిపారు. మృతుడి స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా రెంటిచింతల గ్రామమని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.



## ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుకున్నది

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డివనపర్తి: ప్రజా గొంతుక



ఇందిరమ్మ కాలం నుంచి దళితులపై ప్రత్యేక దృష్టి సారించిందే కాంగ్రెస్ పార్టీఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిఇందిరమ్మ కాలం నుంచి దళిత అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పాటుబడి ఉందని, నాటి "గరీబీ హటావో" నినాదం నుంచి నేటి వర్గీకరణ వరకు కాంగ్రెస్ పార్టీ దళితులపై ప్రత్యేక దృష్టి సారించి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిస్థాయిలో స్వాగతించి నేటి నుంచే వర్గీకరణ ను పరిగణలోకి తీసుకొని రానున్న రోజుల్లో నిర్వహించే ప్రభుత్వ పరమైన అంశాలన్నింటిలో ఏ బి సి డి వర్గీకరణ ప్రకారం నిర్ణయాలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారువర్గీకరణ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన శ్రమ ఎంతగానో ఉందని ఆ శ్రమ ఫలితమే నేడు ఏబిసిడి వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదముద్ర వేసిందని ఆయన పేర్కొన్నారుసుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగొనంగానే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ మాల ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు తగిన చర్యలు చేపడుతుందని ఆయన వివరించారు ఎస్సీ వర్గీకరణ పై ప్రత్యేక ఆర్డినేషన్ ను సైతం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచనలో ఉందని ఆయన పేర్కొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జువ్వాడి నర్సింగ్ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల







మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గురువారం రోజున సందర్శించారు.విద్యార్థుల త్రాగునీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ మరమ్మతుల కోసం కళాశాల ఉపాధ్యాయులు నిధులు కోరారు. జువ్వాడి నర్సింగరావు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మల్లాపూర్ మండల కేంద్ర ఎంపీటీసీ -2 మల్లయ్య ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్యం పరిస్థితిలు అడిగి తెలుసుకున్నరు.మల్లాపూర్ మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాము

ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



ఎస్సీ వర్గీకరణ కావాలని గత ముప్పై సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమానికి ఊపిరినిస్తు ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ అవసరమంటు సుప్రీం కోర్టు ఇచ్చిన సంచలనాత్మక తీర్పును తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ స్వాగతించారు. గురువారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అంశాలను కేంద్ర ప్రభుత్వ పరిధినుండి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి తేవడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం తీర్పును స్వాగతీస్తు వెంటనే తెలంగాణ లో విద్యా, ఉద్యోగ రంగాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అమలు చేస్తామనడం శుభ సూచకమన్నారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాటం, అమరుల త్యాగాలు వృధా పోలేవని వర్గీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీ ఉప కులాలు అభివృద్ధి లోకి వస్తారని పేట భాస్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని,జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జె ఎఫ్ ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు అన్నారు.గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జె ఎఫ్ )జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వేరు వేరుగా వినతి పత్రాలు అందించారు.ఈ సందర్భంగా టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని అన్నారు.వచ్చిరాని జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే పరిస్థితుల్లో పిల్లల ఫీజులు, పుస్తకాలు, బట్టలు, ఆరోగ్య, సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక సమస్యలు మరింత భారం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ అందించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా నాయకులు ఫణి సుదర్శన్ ,మారం తిరుపతిరెడ్డి, షాబీర్ పాషా, సబ్బు సతీష్, చంద్రమౌళి లు పాల్గొన్నారు.

## అర్హుల అందరికీ త్వరలోనే రేషన్ కార్డులు

రేషన్ కార్డుల జారీకి క్యాబినెట్ ఆమోదం......
ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
వనపర్తి :ప్రజా గొంతుక



గత పది ఏళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో రేషన్ కార్డు లేక నిరుపేదలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నేడు అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు గురువారం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో రేషన్ కార్డుల పంపిణీకి వెంటనే చర్యలు చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన తెలిపారు నిరుపేద కుటుంబాల్లో అతి కీలకంగా ఉపయోగపడే రేషన్ కార్డు లు లేక చాలామంది ఇబ్బందులుఎదుర్కొంటున్నారని వారికి త్వరలోనే రేషన్ కార్డులు అందుతాయని ఆయన సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుపరుస్తుందని ఎవరు ఎక్కడ కూడా నిరుత్సాహానికి గురి కాకూడదని అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల ఫలాలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని ఆయన వివరించారు అన్నదాతల నడ్డి విరిచేందుకు గత పాలకులు ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసేందుకు భూమాత గా మారుస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు ఇకపై అన్నదాతల భూ సమస్యల పరిష్కారానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండాపరిష్కరించుకోవచ్చునని ఆయన సూచించారు

## రూరల్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లో రికవరీ

రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి
వనపర్తి: ప్రజా గొంతుక



వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది బాధితులు సెల్ ఫోన్లు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చెయ్యగా దానిపై విచారణ చేపట్టారు. వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి వివరాల ప్రకారంగా గత సంవత్సరంలో దాదాపుగా 34 ఫోన్లో పోయినట్లు ఫిర్యాదారులు పోలీస్ స్టేషన్లో దరఖాస్తులు ఇవ్వడంతో, విచారణ చేపట్టిన ఫిర్యాదుదారుల వివరాల ప్రకారంగా గు సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా నాలుగు ఫోన్లను రికవరీ చేయడం జరిగింది. బాలపిరు, అర్జున్, జానయ్య, బాలరాజు,బాధితుల కు అందించారు, రూరల్ ఎస్సై మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో మొబైల్ షాపుల యజమానులు తెలియజేస్తున్నాం.ఎవరైనా ఫోన్లను అమ్మినా గానీ కొన్న వారిపై కేసులు నమోదు చేస్తాం, ఎవరైనా మీ దగ్గరికి వస్తే ఖచ్చితంగా అతని దగ్గర సరైనదా కాదని తెలుసుకొని, తీసుకోవాలని అని తెలిపారు. లేనియెడల పోలీసు వారు తప్పిపోయిన ఫోన్లో మీద దృష్టి సారిస్తాం మిగతా బాధితుల ఫోన్లో కూడా త్వరలోనే రికవరీ అయ్యేవిధంగా చూస్తాం, కొన్ని ఫోన్లో ఇతర రాష్ట్రాలకు వెళ్లడంతో, రికవరీ చేయడానికి టైం పడుతుంది, బాధితులు అధర్య పడొద్దు అని భరోసానిచ్చారు

## పెద్దపల్లి మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






పెద్దపల్లి పట్టణంలో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించి పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు.ఎల్లమ్మ చెరువును పరిశీలించిన కలెక్టర్ మినీ ట్యాంక్ బండ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద టాయిలెట్ల నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ లో బోటింగ్ నిర్వహణ కోసం అవసరమైన జెట్టి ని త్వరితగతిన తెప్పించాలని, మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం పురపాలక కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి మున్సిపాలిటీ సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో మున్సిపాలిటీ కి రావాల్సిన అద్దెలను, ఆస్తి పన్ను, ఇతర పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పురపాలక కార్యాలయాన్ని ఆగస్టు మాసంలో ప్రారంభించుకోవాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, కార్యాలయ ఆవరణలో గార్డెనింగ్ , గ్రీనరీ పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం వ్యాప్తంగా ఉన్న కుక్కలను పట్టుకొని రామగుండం లోని ఏబీసీ సెంటర్ కు తరలించాలని , అక్కడ కుక్కలకు పూర్తి స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో కుక్కల కారణంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) ద్వారా పెద్దపల్లి జిల్లాలో 30 కోట్ల రూపాయలతో రూపొందించిన అభివృద్ధి పనులను ఆగస్టు నెలలో గ్రౌండ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని డంప్ యార్డ్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా అంకిత స్వచ్ఛంద సంస్థ

అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేస్తున్న ఎంఈఓ,సంస్థ ప్రతినిదులు
అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్స్ పంపిణీ
ఎంఈఓ హబీబ్ అహ్మద్



ప్రజాగొంతుక,చౌడాపూర్:ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అంకిత స్వచ్ఛంద సంస్థ వారు అండగా నిలిచి కిట్స్ అందించడం అభినందనియమని మండల విధ్యాధికారి హాబీబ్ అహ్మద్ అన్నారు.గురువారం రోజున చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్,బంగ్రం పల్లి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రీన్ సోల్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా కిట్స్ (బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులకు ఉచితంగా కిట్స్ పంపిణీ చేయడం చాలా సంతోషం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాభివృద్ధికి తమ వంతుగా సేవా చేయడం సంతోషమన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని, గ్రామానికి,పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు కిట్స్ (బ్యాగులు, మ్యట్లు, చెప్పులు) పంపిణీ చేసిన అంకిత స్వచ్ఛంద సంస్థ వారిని ఈ సందర్భంగా అయన అభినందించారు.ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్,జీ హెచ్ ఎం స్వర్ణమంగళం, ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు మంజులా, అపర్ణ,అయూబ్ ఖాన్,సీ ఆర్ పి విజయ్,సంస్థ కో ఆర్డినేటర్ రవి, ఉపాధ్యాయులు,గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టులో తీర్పునీయడం అర్హనీయం జిల్లా నాయకులు కుమ్మరి కుంట్ల గణేష్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)





ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు మేడి పాపయ్య గారి నాయకత్వంలో 30 సంవత్సరాలు ఏబిసిడి వర్గీకరణ సాధనకై ఈరోజు సుప్రీంకోర్టులో ఎస్సీల వర్గీకరణ ఏబిసిడిలుగా అమలు చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చినందుకు ఆరుగురు జడ్జిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం గత 30 సంవత్సరాలు నుండి ఎస్సీలను ఏబిసిడిలుగా విభజించాలని ఎన్నో పోరాటాలు చేయటం వలన కోర్టు మాకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల ఎమ్మార్పీఎస్ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ మాదిగల పట్ల చిత్తశుద్ధి ఉంది అని ముఖ్యమంత్రి గారు ప్రకటన చేయటం వల్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం అని ఈరోజు ఆత్మకూరు మండల కేంద్రంలో కేకు కట్ చేసుకుని స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా నాయకులు వస్తుప్పల స్వామి మాదిగ, వస్తుప్పల ఎల్లయ్య, మాదిగ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు కదిరే నవీన్ మాదిగ, మాజీ మండల అధ్యక్షులు పంది రవీందర్ మాదిగ, మండల నాయకులు గట్టు శంకర్, కదిరి దశరథ, పోలేపాక సుశీల, గంగారం చంద్రయ్య, సంఘపాక స్వామి, సీనియర్ నాయకులు మేడి బాలకృష్ణ, మేడి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి రైతు కు రైతు భీమా వర్తించాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి: ప్రజా గొంతుక



అర్హత ఉన్న ప్రతి రైతు కు రైతు భీమా చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో వ్యవసాయ శాఖ అధికారులతో క్రాప్ బుకింగ్, రైతు భీమా పై సమీక్ష నిర్వహించారు. క్రాప్ బుకింగ్ ఆఫీస్ లొ కూర్చోనీ లేదా గ్రామాలలో ఒక చోట కూర్చొని చేయవద్దని, ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పొలం వద్ద వెళ్లి రైతు తో మాట్లాడి వారి పాస్ బుక్ ఆధారంగా క్రాప్ బుకింగ్ చేయాలన్నారు. అలా కాకుండా ఎక్కడో కుర్చీని క్రాప్ బుకింగ్ చేసినట్లు తెలిస్తే మాత్రం చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఏ ఒక్క రైతు నా పొలం వద్దకు రాలేదు, నాతో మాట్లాడలేదు అని ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా క్రాప్ బుకింగ్ పకడ్బందీగా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. క్రాప్ బుకింగ్ పకడ్బందీగా ఉంటేనే ఎరువు సరఫరా కావచ్చు, పంట కొనుగోలు కావచ్చు సమస్యలు లేకుండా చేసుకోవచ్చన్నారు. అర్హత ఉన్న ప్రతి రైతు కు రైతు భీమా చేయించాలని, జిల్లాలో ఏ ఒక్క రైతు రైతు భీమా లేకుండవుండటానికి వీలు లేదన్నారు. భీమ చేయని రైతులకు నోటీసులు పంపాలని జిల్లాలో వంద శాతం రైతు భీమా చేసి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మండలాల వారీగా ఎరువుల నిల్వల పై ఆరా తీశారు. ఎక్కడైనా తక్కువగా ఉంటే వెంటనే ఇండెంట్ పెట్టాలని సూచించారు. రుణమాఫీ అందని ఫైర్యదుదారుల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు అకౌంట్ నెంబరు లో సున్న రాయని ఖాతాలు, బ్యాంక్ అకౌంట్ పేరులో ఉన్న చిన్న మార్పు వంటి సమస్యలను త్వరగ పరిష్కరించేందుకు కృషిచేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, ఏ.డి. ఏ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు వాటర్ బాటిల్ లు అందజేత.



ప్రజా గొంతుక న్యూస్/ ఓదెల

లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో గురువారం పూర్వ అధ్యక్షులు దీకొండ భూమేష్ కుమార్ సౌజన్యంతో వారి కుమారుడు అఖిల్ పుట్టినరోజు సందర్భంగా ఓదెల మండలం గోపరపల్లి గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలకు 2 వాటర్ క్యాన్లు, 50 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ తోపాటు చాక్లెట్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేందర్ సంతోషం వ్యక్తపరుస్తూ లయన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, కోడూరి సతీష్ కుమార్, కట్ల సంపత్, తూర్పాటి భార్గవ్ కృష్ణ, ఆడెపు పాండురంగ అధ్యాపకులు గుండ రవీందర్, ఆడెపు సదయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

నిరసన వ్యక్తం చేసిన బి ఆర్ఎస్ నాయకులు.
ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పిలుపు మేరకు,జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు,బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డి, దిష్టిబొమ్మను జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి ఆధ్వర్యంలో దహనం చేసి నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న అసెంబ్లీలో జరిగిన సబితా ఇంద్రారెడ్డి ఆడబిడ్డపై చేసిన ఆరోపణల కొరకు, సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి, అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం కరువు నేల అయిన బచ్చన్నపేట మండలంలో, గోదావరి జలలతో చెరువులు కుంటలు, నింపి శశ్యామలం చేసిందని, ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, గోదావరిలోనీరు ఉన్న, నీళ్లు అందించక నారుమడులు ముదిరిపోయి, రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇది నాయకులు గుర్తించాలని లేనిచో, పోరాటం చేసి నీళ్లు సాధిస్తామని అన్నారు, రుణమాఫీ అందరికీ కావడంలేదని దానిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో, మాజీ,వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ , పట్టణ అధ్యక్షులు నరేందర్,సీనియర్ నాయకులు కృష్ణంరాజు, వడ్డేపల్లి మల్లారెడ్డి ,సిద్ధిరాంరెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి,పర్వతం మధు ప్రసాద్, దబ్బకుంటపల్లి కర్ణాకర్ రెడ్డి ,సోషల్ మీడియా కన్వీనర్ కరుణాకర్ రెడ్డి, కర్నాల వేణు ,జూకంటి కిష్టయ్య, బొమ్మెన ఆంజనేయులు, గుర్రపు, రమేష్ పార్టీ నాయకులు,మాజీ ప్రజప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తీర్పుతో తుర్కపల్లిలో ఆనంద ఉత్సవాలు

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ తుర్కపల్లి

భారతదేశ అత్యున్నత న్యాయస్థానము సుప్రీం కోర్టు

ఎస్సీ ఎస్టీలలో వర్గీకరణ సమర్థనీయం అని తీర్పునివ్వడంతో తుర్కపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వేడుకలు అనంతరం వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ విషయం అని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఆశువులు బాసిన మాదిగ మృత వీరులకు ఆత్మ సంతృప్తి ఇచ్చే రోజు ఈ ఉద్యమానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు హృదయపూర్వక ఉద్యమాభి వందనాలు తెలిపారు.సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది సామాజిక న్యాయం వైపు నిలబడింది ఈ తీర్పు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం అని పండుగల జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గిరి, జిల్లా నాయకులు మోత్కుపల్లి రవి, మేకల కుమార్, జలగం క్రాంతి, బొల్లారం శ్రీనివాస్, బూసి కిషన్, మేకల శ్రీకాంత్, బొట్టు నరేష్, బుర్రకాయల మహేష్, మసాపాక విజయ్ కుమార్, జాలిగాం కుమార్, ఎర్రోళ్ళ గంగులు, తూటి శ్రీను, రామారం నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



## వర్గీకరణ తోనే మాదిగ ఉపకులలల కు భవిష్యత్తు

సుదీర్ఘ పోరాటంలో అండగా ఉన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. పైస రాజశేఖర్ మాదిగఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు.
ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటసుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ సమర్థిస్తూ తీర్పు వెల్లడించిన సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ టపకాయలు పేల్చి సంతోషాన్ని వ్యక్తం చేశారు ,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ,30 ఏళ్ల పోరాటాన్ని ఆరు దశాబ్దాల మాదిగ జాతి ఆకాంక్షను నెరవేర్చిన మందకృష్ణ మాదిగకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అన్నారు,అధర్మం మీద ధర్మం అసత్యం మీద సత్యంఓటమి మీద విజయంగెలిచిందనిసుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టిందని,సామజిక న్యాయం వైపు నిలబడిందని. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమనిముప్పై ఏళ్ళు ఉద్యమాన్ని నిలబెట్టిన మంద కృష్ణ మాదిగ సంకల్పానికి ఇది నిదర్శనమని వారు అన్నారు,ఈ విజయం మాదిగల విజయంగా అమరవీరుల విజయంగా ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజల విజయంగా భావిస్తూ బచ్చన్నపేట మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది మిఠాయిలు పంపిణీ చేసుకుంటూ మాదిగ జాతికి నిజమైన స్వాతంత్రం వచ్చిన రోజుగా భావించుకుంటూ సంబరాలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ విభాగాల నాయకులు మాదిగ జాతి ప్రజలు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అల్వాల ఎల్లయ్య, ఎంఎస్పి సీనియర్ నాయకులు అల్వాల నరసింగరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు ,ఎంఎస్పి మండల ఇన్చార్జి పాకాల కుమారస్వామి, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు నల్ల అంజయ్య, మాదిగ మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తరి ,బేడ బుడగ జంగం మండల అధ్యక్షుడు సిరిపాటి రాందాస్, యూత్ జిల్లా అధ్యక్షులు చింతల కర్ణాకర్, ఎరుకాల సంఘ నాయకులు కూరకుల రవి,కూరకుల సుభాష్,నాయకులు వేచరేణి వెంకటేష్,అల్వాల అజయ్,అల్వాల స్వామి రాగిశెట్టి జయరాజు,కర్రె లక్ష్మి నారాయణ,కొలుగురి రాములు,కర్రె మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, టై ,బెల్టులు అందజేత



ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కట్కూరు ప్రాథమిక పాఠశాలలో, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటాచారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మేక శ్రీనాథ్, సహకారంతో విద్యార్థులకు, టై ,బెల్టులు అందించడం జరిగింది అని, అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని, విద్యార్థుల పట్ల ఎన్నో సేవ కార్యక్రమాలు చేశామని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్, పల్లపు దీపారాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ సంతోషిమాత టెంపుల్ పక్కన నిర్మిస్తున్నటువంటి సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిపి చిక్క నరసింహ, ఆవుల యేసు,ఎండి ఏజాస్, రాకేష్ రెడ్డి,కరీం, అంజయ్య తదితర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి



ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ కల్పించాలి
జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి వినతి పత్రం అందజేత
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని,జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టి డబ్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు అన్నారు.గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్యూ జె ఎఫ్ )జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వేరు వేరుగా వినతి పత్రాలు అందించారు.ఈ సందర్భంగా టి డబ్యూ జే ఎఫ్ జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని అన్నారు.వచ్చిరాని జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే పరిస్థితుల్లో పిల్లల ఫీజులు, పుస్తకాలు, బట్టలు, ఆరోగ్య, సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక సమస్యలు మరింత భారం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ అందించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా నాయకులు ఫణి సుదర్శన్ ,మారం తిరుపతిరెడ్డి,ఇరుకుల వీరేశం, లోక రాందాస్, షాబీర్ పాషా, సబ్బు సతీష్, చంద్రమౌళి లు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండలానికి కొండపోచమ్మ నీటి విడుదలకు సిద్ధం

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ తుర్కపల్లి



కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి తుర్కపల్లి మండలానికి నీటిని విడుదల చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల రైతులు కొండపోచమ్మ రిజర్వాయర్ ద్వారా పంట పొలాలకు నీటిని అందించాలని వారిని కోరారని గురువారం అసెంబ్లీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి త్వరిగతన నీటిని విడుదల చేయాలని కోరడంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఈ మేరకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఆ నీటి ద్వారా రైతులందరూ పంటలు బాగా పండించి సంతోషంగా జీవించాలని వారి కోరికని నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటారని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఊట్ల వరప్రసాద్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన సందర్భంగా ఈ తీర్పు ఇవ్వడానికి ప్రధాన కారణం ఉష మెహర కమిషన్ రిపోర్ట్. ఈ కమిషన్ని నియమించింది కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజనరసింహ , విప్ అడ్లూరి లక్ష్మణ్కుమార్ లను సుప్రీం కోర్టుకు పంపించి కాంగ్రెస్ పార్టీ తరుపున సుప్రీం కోర్టులో వర్గీకరణకు మద్దతు గా వాదనలు వినిపించిన రాష్ట్ర ముఖ్యమంత్రివ రేవంత్ రెడ్డి, ఈ సందర్భంగా అసెంబ్లీ ఆవరణ లోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో ఆయనను కలిసి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.మాజీ మంత్రివర్యులు . చంద్రశేఖర్ , గజ్జెల కాంతం, సతీష్ లను నాయకులు కలసిన కాంగ్రెస్ నాయకుడు ఉట్ల వరప్రసాద్.

## సుప్రీంకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన ఇరుగు పుల్లారావు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



ఎస్ సి వర్రీకరణపైన సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పై హర్షం వ్యక్త%శీ% చేసిన ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ ఇరుగు పుల్లారావు. తీర్పునిచ్చిన న్యాయమూర్తులకు ఆయన ధన్యవాదాలు తెలియజేసినారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్ సి వర్గీకరణ పై చారిత్రాత్మక తీర్పును వెల్లడించిందని ఎన్నో ఏళ్ల ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారా సుప్రీంకోర్టు ధర్మ స్థానం తీర్పునియడం సంతోషకరం అని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని వారు కోరడం జరిగినది విద్య ఉద్యోగాలో రిజర్వేషన్ కోసం ఎస్ సి వర్రీకరణ ఎంతో అవసరం అని వారు తెలియజేశారు.

## 4.27 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 13 గ్యాస్ సిలిండర్లు పట్టివేత....



పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

గోదావరిఖని పట్టణంలోని రమేష్ నగర్ లో అక్రమంగా నిల్వ చేసిన 4.27 క్వింటాళ్ల రేషన్ బియ్యం , వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న 13 గృహ సిలిండర్లను పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ తెలిపారు.గురువారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ గోదావరిఖని పట్టణంలో రమేష్ నగర్ లో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, ముందస్తు సమాచారంతో రమేష్ నగర్ లోని టి.సత్యం అనే వ్యక్తి వద్ద తనిఖీలు నిర్వహించి 4.27 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని , వాణిజ్య అవసరాలకు వాడుతున్న 2 గ్యాస్ సిలిండర్లను, అదే సమయంలో రాజ వీరు అనే వ్యక్తి వద్ద 11 గ్యాస్ సిలిండర్లు పట్టుకోవడం జరిగిందని అన్నారు. దోషులపై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఈ తనిఖీలలో వన్ టౌన్ ఎస్ఐ సంతోష్ సింగ్ డిటి రవీందర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన...

అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :




మండలంలోని భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ఓదెల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివిధ సమస్యలపై దరఖాస్తుల సమర్పించేందుకు వచ్చిన రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమం కింద అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఓదెల మండల తహసిల్దార్ యాకన్న , నాయబ్ తహసిల్దార్ అనిల్ కుమార్ , ఎంపిఎస్ఓ మల్లేశ్, గిర్దావర్ రమేష్ జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వద్ద యాక్సిడెంట్ పోలీసుల తీరు భేష్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై యాక్సిడెంట్ జరిగిన విషయం తెలిసిందే. రెండు లారీలు ఢీకొట్టుకోవడంతో బీర్ల సీసాలు, ఉల్లిగడ్డలు చెల్లాచెదురుగా పడ్డాయి. భారీగా ట్రాఫిక్ జామైంది. పోలీసులు రోడ్డును శుభ్రం చేసి వేగంగా ట్రాఫిక్ క్లియర్ చేశారు. వారు వ్యవహరించిన తీరు పట్ల వాహనదారులు ప్రజలు ప్రశంసలు కురిపించారు.సలామ్ పోలిస్ అంటు కొనియాడారు.

## అల్లం సతీష్ ఆధ్వర్యంలో

వంశీ కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :ఓదెల రైల్వే స్టేషన్లో కరీంనగర్ నుండి తిరుపతి,కాజిపేట్ నుండి హాల్టింగ్ కోసం బల్లర్ష అజ్ని ఎక్స్ప్రెస్ పున: ప్రారంభించడానికి పార్లమెంట్లో మాట్లాడిన పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి కి ఓదెల గ్రామ ప్రజల తరఫున నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ మన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లం సతీష్,గోపతి ఎల్లయ్య,మార్క సతీష్,బోయ సంతోష్ , గుర్రాల శ్రీధర్,కోటగిరి స్వామి,రాచర్ల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసిన...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే వైద్యులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, డ్యూటీ టైం లో పూర్తి స్థాయిలో ఆసుపత్రిలోనే ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం, గోదావరిఖని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలు, 102 సర్వీస్ సేవలు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పౌష్టికాహారం, తీసుకోవాల్సిన మందుల పై ఫాలో అప్ చేస్తున్నారా వంటి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్లు వైద్యులను కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుని మందులు తీసుకుని త్వరగా వెళ్ళె విధంగా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో లేబర్ వార్డ్, ఆపరేషన్ థియేటర్ , జనరల్ వార్డులకు కేటాయించిన వైద్యులు సదరు విధులు నిర్వహించిన తర్వాత ఔట్ పేషంట్ల ను కూడా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ కు వెళ్లే అవసరం, అవకాశం కల్పించ వద్దని, ప్రభుత్వ రంగంలో అత్యధిక ప్రసవాలు జరిగే విధంగా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అందించే 102 అమ్మ ఒడి వాహన సేవలను మరింత మెరుగ్గా అందించాలని అన్నారు. ఆసుపత్రిలో ప్రత్యేక నవ జాతు శిశువు సంరక్షణ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా పుట్టిన శిశువు అవసరమైన ప్రత్యేక మందుల జాబితా అందిస్తే వాటిని సిద్ధం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న టిఫా స్కానింగ్ యంత్రాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైన ప్రతి గర్భిణీ మహిళకు తప్పనిసరిగా టిఫా స్కానింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో గైనకాలజిస్టులు, చిన్నపిల్లల వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, డ్యూటీ పీరియడ్ లో పూర్తి స్థాయిలో ఆసుపత్రిలోనే అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు, ప్రాంగణం పరిశుభ్రంగా ఉండాలని, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఎంసిహెచ్ పారిశుధ్య నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్ కు వెంటనే నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని లోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు . ఆసుపత్రిలోని జనరేటర్ మరమ్మత్తు, ఆసుపత్రిలో అవసరమైన రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టిఎస్ఎంఐడిసి అధికారులకు సూచించారు. ఆస్పత్రి వద్ద నిర్మించిన అదనపు పడకల బ్లాక్ కు నీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డును తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట గోదావరిఖని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, పెద్దపల్లి సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీధర్ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ రవీందర్ ,నర్సింగ్ సూపర్డెంట్, క్వాలిటీ మేనేజర్ అనిల్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

# క్షమాపణ చెప్పాలన్న దాసరి ఉష .

**ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి**



పెద్దపల్లి రామగుండం చౌరస్తా లో పెద్దపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అందరూ కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన సంస్కారాలు చేయడం చేశారు.ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ , అసెంబ్లీలో తెలంగాణ లోకం చూస్తూ ఉండగా మహిళలోకాన్ని అవమానిస్తూ మాట్లాడుతూ ఆగౌరవంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి వెంటనే మహిళలోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఒక ముఖ్యమంత్రి హొదాలో ఉండి మహిళా ఏంఎల్ఏ ను ఆ విధంగా అగౌర్వ పరచడం అంటే మహిళలందరిని కూడా ఆగౌర్వ పరిచినట్టే అంటూ అన్నారు. నేడు ఈ తెలంగాణ తల్లి తలదించుకునే లాగా చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మన తెలంగాణ తల్లి ఎంతో చక్కగా ఆభరణాలతో అలంకరించబడి ఉంటే వాటిని కూడా తొలగించారు ఈ కాంగ్రెస్ నాయకులు మహిళా లోకం పట్ల చిన్నచూపుతో అసభ్యకరంగా ఆగౌరంగా మాట్లాడడం ఎంత సిగ్గుచేటు అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ మాటలతో మహిళల కోసం పథకాలు పెడతం అని చెప్పారు కానీ ఒకటి కూడా అమలు చేయలేరు మహిళల రక్షణ కోసం అని ఫ్రీ బస్ పెట్టడం జరిగిందని, కానీ ఆ బస్సులో ఓ మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వం పైన మండిపడ్డారు మీ అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని సబితా ఇంద్రా రెడ్డి పైన అసెంబ్లీలో విరుచుకుపడ్డందుకు వారికి తెలంగాణ ప్రజలందరి ముందు పక్షాన చెప్పాలని బి ఆర్ ఎస్ పార్టీ తరపున కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు రాజకీయం చేసేది కేవలం మీ పదవులు కాపాడుకోవడానికి మాత్రమే కానీ ప్రజల శ్రేయస్సు కోసం కాదు అని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి మీరు అన్న మాటలను వాపస్ తీసుకుంటూ తెలంగాణ ఆడబిడ్డలకు ముక్కు నేలకు రాసి అందరికీ క్షమాపణ కోరారు.బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు అందరం కలిసి డిమాండ్ చేసేది మహిళల పట్ల ఆగౌరవపూర్వకంగా వ్యవహరించినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో బి ఆర్ సి పెద్దపెల్లి నియోజకవర్గం నాయకులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, వార్డ్ మెంబర్ లు ,మహిళా నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ ఋణం అందించాలి

## : జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



రుణమాఫీ ప్రక్రియలో బ్యాంకర్ల
కీలక పాత్ర.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు ఆగస్టు1:రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత నిచ్చి రైతుల మేలు కోసం ప్రత్యేకంగా రుణమాఫీ పథకం తెచ్చిందని, అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ ఋణం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.గురువారం గోవిందరావు పేట మండలం పస్ర నాగారం, కెనరా బ్యాంకును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేసి, రైతు రుణ మాఫీ లోన్ల రీనివల్ జరుగుతున్న ప్రక్రియ పై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు రుణమాఫీ ప్రక్రియలో కీలకపాత్ర పోషించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణ మాఫీని రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని, రెన్యువల్ చేయాలని సూచించారు. రైతులకు సకాలంలో రుణం అందిస్తే విత్తనాలు, పెట్టుబడికి ఉపయోగం అవుతుందని, రైతులకు రుణం భారంగా మారినందున రుణ మాఫీ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రెన్యువల్స్ మాఫీ కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్, ఎంఏఓ జితేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లి పాలే శ్రీ రామ రక్ష.....

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష అని, తల్లి పాల ప్రాముఖ్యత పై వారోత్సవాల కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో తల్లిపాల వారోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఆగస్టు 1 నుంచి ఆగస్టు 07 వరకు తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు చేపట్టే కార్యక్రమాలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి వివరించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా మన జిల్లాలో నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

మండల స్థాయిలో వైద్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ సంయుక్తంగా సమావేశం నిర్వహించి తల్లి పాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఆగస్టు 1న ప్రతి అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఉన్న గర్భిణీ స్త్రీలు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరయ్యే విధంగా ముందస్తు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ఆగస్టు 2న జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లలో పర్యటించి పుట్టిన బిడ్డలకు గంట లోపు అందించే ముర్రె పాల విశిష్టత వివరించాలని, ముర్రె పాలకు బిడ్డ ఎదుగుదలకు రోగ నిరోధక శక్తి పెంచేందుకు దోహదపడుతుందని, ఈ అంశాన్ని విస్తృతంగా గర్భిణీ స్త్రీలకు తెలియజేయాలని అన్నారు.

ఆగస్టు 3 న అంగన్ వాడి కేంద్రాలలో అన్న సత్రాలను ఏర్పాటు చేసి పిల్లలు, గర్భిణీ స్త్రీలు అందించాల్సిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని, ఆగస్టు 5, 6 తేదిలలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఇండ్లకు వెళ్లి తల్లి పాల ప్రాముఖ్యత వివరించాలని, ఆగస్టు 7న శివశక్తి మహిళా సంఘాలకు తల్లి పాల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల పై సమావేశం నిర్వహించాలని అన్నారు. తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు పాల్గోనాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కులంలో ఉన్న అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయి

## నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగిటి నరేష్.



**ప్రజా గొంతుక ప్రతినిధి/**

**బచ్చన్నపేట మండలం.**

సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ మీద తీర్పు ఇవ్వడం యావత్ దేశ దళిత జాతి గర్వించదగ్గ విషయంగా జనగామ నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ జంగిటీ నరేష్ కుమార్ వ్యాఖ్యానించారు, అంతేకాకుండా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెనువెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అమలు చేస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పడం ఎంతో సంతోషకమని వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని ఇన్ని రోజులు కేవలం కులం మాత్రం అభివృద్ధి చెందింది కానీ వర్గం అభివృద్ధి చెందలేదు, ఇప్పుడు ఎస్సీ కులంలో ఉన్న అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఉద్యోగాలు గాని విద్యార్థులకు కాలేజీ స్కూల్లో చదువుకునే అవకాశాలు కానీ ఇంతకుముందు కన్నా గొప్పగా ఉంటాయని అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం కన్నా రిజర్వేషన్ కన్నా ఇది రెండవ రిజర్వేషన్ గా దళిత జాతి భావించాలని అన్నారు,మందకృష్ణ మాదిగ గడిచిన 30 సంవత్సరాలుగా ఎంతో పోరాటం చేశారని వారి పోరాట స్ఫూర్తి ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ జరిగిందని తెలిపారు.

# మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ పోరాటం

## సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

## దళితనాయకులు బొడ్డు ప్రవీణ్

**ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.**



మూడు దశాబ్దాల న్యాయ పోరాటాన్ని గుర్తించి చారిత్రాత్మక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు న్యాయస్థానానికి మరియు, మంద కృష్ణ మాదిగ సుధీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచింది రాబోయే రోజుల్లో ఎస్సి వర్గీకరణ ద్వారా విద్య, ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లో అవకాశాలు వస్తాయన్నారు . ఈ పోరాటంలో అమరులైన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కు జాతి మొత్తం ఋణ పడి ఉంటుంది అన్నారు.సహకరించిన మేధావులకు మరియు విద్యావంతులకు అందరికి కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో మాదిగలకు అన్ని రంగాల్లో సమన్యాయం దక్కుతుందని అన్నారు.



# ఘనంగా ఈదులకంటి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో లయన్ ఇ.ప్రతాప్ రెడ్డి పూర్వ రీజియన్ చైర్ పర్సన్ పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ శ్రీ సాయి జనగామ ప్రెసిడెంట్ జి. రవీందర్ రెడ్డి,కోశాధికారి నిమ్మ లింగా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు తీగల సిద్ది మల్లయ్య , జిల్లెల్ల సిద్దా రెడ్డి,నల్లగొని బాలకిషన్, లింగాల నర్సి రెడ్డి మరియు సభ్యులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.